మనం
కృష్ణా / గుంటూరు
ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు
శనివారం | 12| సెప్టెంబర్ | 2026 | పేజీలు: 11

## 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో కలెక్టర్‌తో
# కలిసి పాల్గొన్న ఎస్పీ వకుల్ జిందాల్



2 లో



5 లో



# విద్య పరిశోధనలకు పుట్టినిల్లు... ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

పి.మీరాహుస్సేన్ ఖాన్

- విద్యార్థులకు చేరువగా మరింత ముందుకు సాగాలి
- ఎంతో మంది విద్యావేత్తలను అందించిన ఘనత
- విద్యతోనే సమాజా అభివృద్ధి
- గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొన్న గవర్నర్, ఐదు దశాబ్దాలుగా ఉన్నత విద్య, పరిశోధన, సామాజిక అభివృద్ధి రంగాల్లో విశ్వవిద్యాలయం అందిస్తున్న సేవలను అభినందించారు. ఈ చారిత్రాత్మక మైలురాయిని చేరుకున్న సందర్భంగా వైస్-చాన్సలర్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, పూర్వ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

-విజయవాడ, మనంబ్యూరో



అమరావతి సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన 8వ జిల్లా కలెక్టర్ల సదస్సు రెండో రోజు శాంతిభద్రతలపై జరిగిన సమీక్షకు హాజరైన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు. రాష్ట్రంలో శాంతిభద్రతలు, డ్రగ్స్ నియంత్రణ, మహిళల భద్రత, సోషల్ మీడియా దుర్వినియోగం, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, నేరాల దర్యాప్తు, ఫోరెన్సిక్ సేవలు, పోలీసుల స్పందన వేగం, కన్విక్షన్ రేట్ పెంపు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారు.

## ఘనంగా ఫస్ట్ క్రై ఇంటెల్లిటాట్స్ స్కూల్లో
# తాత, నానమ్మలతో... విద్యార్థుల ఆత్మీయ వేడుకలు




విజయవాడ, సెప్టెంబర్ 11(మనం న్యూస్): విజయవాడ నగరం లోని మొగలరాజాపురం లో గల ఫస్ట్ క్రై ఇంటెల్లిటాట్స్ స్కూల్లో శుక్రవారం గ్రాండ్ పేరెంట్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యార్థుల తాతయ్యలు, నానమ్మలు, అమ్మమ్మలు హాజరయ్యారు. స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ జ్యోతి మాట్లాడుతూ 'తల్లిదండ్రుల తర్వాత పిల్లల జీవితంలో తాత,




నానమ్మల పాత్ర చాలా గొప్పది. వారి నుండి పిల్లలు ప్రేమ, సంస్కారం, కథలు నేర్చుకుంటారు. అందుకే వారిని గౌరవించుకోవాలి' అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తాతయ్యల కోసం ప్రత్యేకంగా డ్యాన్స్, పాటలు, స్కిట్ లు ప్రదర్శించారు. చిన్నారులు తమ తాత, నానమ్మలకు స్వయంగా తయారు చేసిన గ్రీటింగ్ కార్డులు, పూల మాలలు ఇచ్చి సత్కరించారు. అనంతరం తాతయ్యలు తమ చిన్ననాటి అనుభవాలను పిల్లలతో పంచుకున్నారు. వృద్ధాప్యంలో తమ మనవళ్లతో గడపడం వల్ల కలిగే ఆనందాన్ని తెలియజేశారు. కార్యక్రమం చివరిలో అందరికీ స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో క్లాస్ టీచర్ బృందా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తాతయ్య జ్ఞానేశ్వర్, అమ్మమ్మ పూర్ణిమ, నానమ్మ పద్మశ్రీ, వంద మందికి పైగా విద్యార్థుల తాత, నానమ్మలు పాల్గొన్నారు.






# స్థానిక ఎన్నికలకు మేము సిద్ధమన్న దొంతిరెడ్డి వేమారెడ్డి



**మంగళగిరి, సెప్టెంబర్ 11, మనం న్యూస్:** గుంటూరు జిల్లా మంగళగిరి ఆత్మకూరు జాతీయ రహదారి సమీపంలోని నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో నియోజకవర్గ స్థాయి లో నాయకులతో విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి ముందుగా దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి సమావేశాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, నియోజకవర్గంలోని 353 పోలింగ్ బూత్ లకు బీఎల్ఏలను నియమించా మని, వారంతా చురుగ్గా పనిచేస్తున్నారని, త్వరలో నే సర్ ప్రక్రియ ముగుస్తుందని ఓటు లేని వారికి ఓటు నమోదు చేసే కార్యక్రమం కూడా తుది దశకు చేరుకుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ పదవుల్లో ఉన్న మన పార్టీ నాయకులకు కార్యకర్తలకు గుర్తింపు కార్డులు వచ్చాయని నియోజకవ ర్గంలో 6505 మందికి పార్టీ గుర్తింపు కార్డులు ఇచ్చామని తెలిపారు. కొంత మందికి ఈరోజు కొందరికి కార్డులు అందజేశామని. త్వరలో రెండు టౌన్లు, మూడు మండలాల్లో కూడా కార్డుల పంపిణీ పూర్తి చేస్తామ న్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు పార్టీ సిద్ధంగా ఉందన్నారు. స్థానిక సంస్థలు లేకపోవడం వల్ల 15వ ఆర్థిక సంఘం నిధులు రాక గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. మంగళగిరి కార్పొరేషన్ కు సొంత ఆదాయం ఉండటం వల్ల కొంత మెరుగ్గా ఉన్నప్పటికీ, దుగ్గిరాల మండలంలో ఎలాంటి అభివృద్ధి జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు తప్పనిసరిగా, నిష్పక్షపాతంగా జరగాలని, నిజమైన ప్రజాస్వామ్యం బతకాలని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలను గ్రామ స్థాయి ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు ఉద్దేశించి అన్నారు నియోజకవర్గంలో అభివృద్ధి లో వెనుకబడిన దుగ్గిరాల మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాల్సిన అవసరం ఉందన్నారు. మంగళగిరి పట్టణంలో ఆర్ అండ్ బి బంగ్లా స్థలంలో తేదేపా కార్యాలయం కోసం లీజ్ కు తీసుకున్న అంశం పై స్పందిస్తూ ప్రభుత్వ ఆస్తి అని,ప్రభుత్వ కార్యాలయం కోసం వినియోగించాలని ప్రైవేట్ వారికి పార్టీలకు కేటాయించటం సమంజసం కాదని ప్రజలు ఇదంతా గమనిస్తున్నారు. అధికార పార్టీ వారి నాయకులు ప్రకృతి సంపద ఇసుక మట్టి ని దోచుకుంటున్నారని పాత బస్టాండ్ లో నిర్మించిన చేనేతల కోసం నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ లో రూ.2 లక్షల డిపాజిట్ నిర్ణయించటం సామాన్య నేతన్న అంత ఆర్థిక స్థోమత ఉండదని అయిన వారికి కట్టబెట్టానికే అంత డిపాజిట్ నిర్ణయించటం జరిగిందన్నారు. సామాన్యులు బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేయాలని సూచించారు .ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మంగళగిరి నియోజవర్గ పరిశీలకులు యార్లగడ్డ మదన్ మోహన్, మాజీ ఆప్కో చైర్మన్ చిల్లపల్లి మోహన్ రావు, మంగళగిరి పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్ మంగళగిరి మండల అధ్యక్షులు నాలి వెంకట కృష్ణ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బురముక్క వేణుగోపాల స్వామి రెడ్డి, తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా నాగయ్య, దుగ్గిరాల అధ్యక్షుడు తాడిపోయిన శివగోపయ్య నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సయ్యద్ గౌస్ మొహిద్దిన్, నియోజకవర్గ మహిళ విభాగ చిలువురి ఫిలోమినా, నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు బంధాపు రుక్మాంగ రెడ్డి, నియోజకవర్గ బీసీ విభాగ అధ్యక్షులు తాడిబోయిన సుబ్బారావు, నియోజకవర్గ ఎస్సీ విభాగ అధ్యక్షులు కట్టేపోగు భూషణం, నియోజకవర్గ మైనారిటీ విభాగ అధ్యక్షులు షేక్ జానీ బాషా,నియోజకవర్గ క్రిస్టియన్ మైనారిటీ విభాగం చిలకా విక్టర్ ఇమ్మాను యేల్, నియోజకవర్గ స్టూడెంట్ విభాగ అధ్యక్షులు పులగం సందీప్ రెడ్డి, నియోజకవర్గ మున్సిపల్ విభాగ అధ్యక్షులు చిట్టిమళ్ళ సుబ్బారావు(సుబ్బు),నియోజకవర్గ ఆర్ టి ఐ విభాగ అధ్యక్షులు ఉంగ్రుడు కళ్యాణ్ కుమార్,నియోజకవర్గ వాలెంటీర్స్ విభాగ అధ్యక్షులు దార్ల సత్యనాద్,నియోజక వర్గ గ్రీవెన్స్ విభాగం అధ్యక్షులు యర్రకోటి మల్లికార్జున రెడ్డి, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు చందులురి మల్లేశ్వరరావు, నియోజకవర్గ చేనేత విభాగ అధ్యక్షులు పూజల మనోహర్, నియోజకవర్గ కార్మిక విభాగ అధ్యక్షులు రత్నకరం శ్రీనివాస రాజు, నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు పాత్లావత్ దుర్గా నాయక్, నియోజకవర్గ ఇంటిలెక్చు వల్ విభాగ అధ్యక్షులు జంగా నాగిరెడ్డి,నియోజకవర్గ బూత్ విభాగ అధ్యక్షులు దర్శి రమేష్ బాబు,నియోజక వర్గ చేతివృత్తుల విభాగం ఆరంజి ఆంజనేయులు, నియోజకవర్గ డాక్టర్ల విభాగం అధ్యక్షులు మానెం బాలమురళీకృష్ణ మరియు రాష్ట్ర జిల్లా మండల పట్టణ గ్రామ వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.



# 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో కలెక్టర్‌తో కలిసి పాల్గొన్న ఎస్పీ వకుల్ జిందాల్



**గుంటూరు సెప్టెంబర్ :11 (మనం న్యూస్ ప్రతినిధి )** గంజాయి నిర్మూలన, పబ్లిక్ పాజిటివ్ ర్యాంకింగ్ మెరుగుదలపై ప్రత్యేక దృష్టి.పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారం, శాంతిభద్రతలు, మహిళలు-మైనర్ బాలికల భద్రతపై సమీక్ష.రాజధాని ప్రాంత అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా పటిష్ట భద్రతా చర్యలు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సెప్టెంబర్ 10, 11 తేదీల్లో రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీఎస్ జిల్లా కలెక్టర్తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా గుంటూరు జిల్లా పోలీసుల పనితీరు, శాంతిభద్రతల పరిరక్షణ, గంజాయి నిర్మూలన, పబ్లిక్ పాజిటివ్ ర్యాంకింగ్ మెరుగుదల, పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారం, శాంతిభద్రతలు, మహిళలు మరియు మైనర్ బాలికల భద్రతకు చేపడుతున్న చర్యలను ఎస్పీ సమావేశంలో వివరించారు.అదేవిధంగా రాజధాని అమరావతి ప్రాంతంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు,నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఎస్పీ వివరించారు.నిర్మాణ సంస్థలు, కార్మికులు మరియు ఇతర సిబ్బంది సురక్షితంగా విధులు నిర్వహించేలా పోలీసుల సమన్వయంతో ప్రత్యేక భద్రతా చర్యలు, నిరంతర నిఘా ,అవసరమైన ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రాజధాని ప్రాంతంలో ముఖ్యమైన ప్రదేశాలు, అభివృద్ధి పనులు జరుగుతున్న ప్రాంతాలు, ప్రధాన రహదారులు, వీవీఐపీ రూట్ల వద్ద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ,ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీసు బలగాలను సమర్థవంతంగా వినియోగిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. రాజధాని అభివృద్ధి పనులు సజావుగా సాగేందుకు శాంతిభద్రతల పరిరక్షణతో పాటు భద్రత, ట్రాఫిక్ నియంత్రణ,నిరంతర నిఘాపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీఎస్ స్పష్టం చేశారు.

# విశిష్ట దంపతులకు 2027లో సప్తపది పురస్కారాలు

- **వైవాహిక బంధం విలువలకు గుర్తింపు**
- **తుర్లపాటి సాంస్కృతిక, విజ్ఞాన కేంద్రం (టిసికెసి)2027**
- **సప్తపది పురస్కారాలను అందజేయబోతున్నది**
- **సంస్థ కార్యదర్శి టి. శ్రీదేవి వెల్లడి**



**నందిగామ, సెప్టెంబర్ 11,(మనం న్యూస్):** సమాజంలో వైవాహిక బంధం విలువలు తగ్గిపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఏడడుగుల బంధానికి ఉన్న సాంప్రదాయ విలువను చాటిచెప్పే ప్రయత్నం లో భాగంగానే తుర్లపాటి సాంస్కృతిక, విజ్ఞాన కేంద్రం (టిసికెసి)2027 సంవత్సరానికి గాను సప్తపది పురస్కారాలను అందజేయబోతున్నది. సంస్థ కార్యదర్శి టి. శ్రీదేవి ఒక ప్రకటనలోఈ విషయం తెలియజేశారు. కుటుంబ బంధానికి పునాది వేసే వివాహ బంధం కేవలం వ్యక్తిగత జీవితానికే పరిమితం కాకుండా, సమాజ సేవకు కూడా స్ఫూర్తిదాయకంగా నిలవగలదనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని హైదరాబాద్ లో నిర్వహించబోతున్నట్లుఆమె తెలిపారు. భార్యాభర్తల అనుబంధమన్నది పరస్పర ప్రేమ, నమ్మకం, సహకారం, త్యాగం, సమాజ స్ఫూర్తితో మరింత బలపడుతుంది.కలిసి జీవించడమే కాదు... సమాజానికి స్ఫూర్తిగా నిలిచినందుకు గుర్తింపుగా సప్తపది పురస్కారాలను అందజేస్తున్నట్లు తెలిపారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న మొత్తం 10 మంది దంపతులను ఎంపిక చేసి, 2027లో సత్కరించనున్నట్లు ఆమె తెలిపారు. వేదిక, తేదీ వంటి వివరాలు త్వరలో ప్రకటించనున్నట్లు చెప్పారు.

**ఎంపికకు ప్రాధాన్యత:**

సామాజిక సేవ, విద్య, వైద్యం, సాంస్కృతిక సేవ, సాహిత్యం, కళలు, పర్యావరణ పరిరక్షణ, మహిళా సాధికారత, యువత అభివృద్ధి, విజ్ఞానం, మీడియా వంటి రంగాల్లో భార్యాభర్తలుగాసమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న దంపతులు ఈ పురస్కారాలకు నామినేషన్లు పంపుకోవచ్చు. నామినేషన్లను వ్యక్తులు, సంస్థలు, సంఘాలు లేదా సామాజిక సేవా సంస్థలు కూడా ప్రతిపాదించవచ్చు. ఎంపిక కమిటీ పరిశీలన అనంతరం అర్హత కలిగిన 10జంటలను సంస్థ ప్రకటిస్తుంది. సప్తపది 2027 కార్యక్రమాన్ని సామాజిక బాధ్యతలో భాగంగానే తుర్లపాటి సాంస్కృతిక, విజ్ఞాన కేంద్రంనిర్వహిస్తుంది. వైవాహిక బంధం విలువను గుర్తిస్తూ, సమాజానికి సేవ చేస్తున్న ఆదర్శ దంపతులను ప్రోత్సహించడమే దీని ఉద్దేశమని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు తుర్లపాటి నాగభూషణరావు తెలిపారు. వివరాలను వాట్సప్ సందేశాల ద్వారా మాత్రమే 98852 92208, 96427 21615 నెంబర్ల నుంచితెలుసుకోవచ్చు.

# సతీష్ గ్యాస్ట్రో హాస్పిటల్‌కు రూ.2 లక్షల జరిమానా



- **బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో నిబంధనలు పాటించాలి: అధికారులు**

**విజయవాడ,సెప్టెంబర్,11,(మనం న్యూస్):** విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని సూర్యారావుపేటలో ఉన్న సతీష్ గ్యాస్ట్రో హాస్పిటల్లో బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణకు సంబంధించి నిబంధనలు సక్రమంగా పాటించకపోవడాన్ని అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఆసుపత్రి యాజమాన్యానికి శుక్రవారం సాయంత్రం రూ.2 లక్షల భారీ జరిమానా విధిస్తూ నోటీసులు జారీ చేశారు. ఆసుపత్రుల్లో ఉత్పత్తయ్యే బయోమెడికల్ వ్యర్థాలను నిబంధనల ప్రకారం వేరు చేసి, నిర్దేశిత విధానంలో సేకరించి, శాస్త్రీయంగా పారవేయాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని అధికారులు స్పష్టం చేశారు. వ్యర్థాల నిర్వహణలో నిర్లక్ష్యం వల్ల ప్రజారోగ్యానికి, పారిశుధ్యానికి, పర్యావరణానికి హాని కలిగే అవకాశం ఉన్నందున ఇకపై ఎలాంటి ఉల్లంఘనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. విధించిన రూ.2 లక్షల జరిమానాను డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) రూపంలో విజయవాడ నగరపాలక సంస్థకు జమ చేయాలని, అలాగే వ్యర్థాల నిర్వహణను సక్రమంగా చేపడతామని హామీ ఇస్తూ ఒక సంజాయిషీ లేఖను నగరపాలక సంస్థకు సమర్పించాలని ఆసుపత్రి యాజమాన్యాన్ని ఆదేశించారు. బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ నిబంధనలను ఉల్లంఘించే ఆసుపత్రులు, వైద్య సంస్థలపై తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు పాటించని వారిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి. అన్నపూర్ణ, సానిటరీ సూపర్వైజర్ సలీం తదితరులు పాల్గొన్నారు.

# సీతమ్మవారి పాదాల వద్ద వినాయక నిమజ్జన ప్రదేశంలో ప్రత్యేక పారిశుధ్య చర్యలు



**విజయవాడ, సెప్టెంబర్,11,(మనం న్యూస్)ః** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నిర్మల గౌరీ సూచనలతో శుక్రవారం ఉదయం సీతమ్మవారి పాదాల వద్ద వినాయక నిమజ్జనం నిర్వహించే ప్రదేశంలో పారిశుధ్య, ప్రజారోగ్య విభాగాల సిబ్బంది ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టారు. వినాయక నిమజ్జన కార్యక్రమానికి భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున, నిమజ్జన ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ సిబ్బంది చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ప్రాంగణంలోని వ్యర్థాలను తొలగించడం, పరిసరాలను శుభ్రం చేయడం, చెత్త పేరుకుపోకుండా చూడటం వంటి పారిశుధ్య చర్యలు నిర్వహించారు. నిమజ్జన ప్రదేశంలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా, ప్రజారోగ్య పరిరక్షణకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. కార్యక్రమం పూర్తయ్యే వరకు ప్రాంగణంలో పారిశుధ్య నిర్వహణను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట తక్షణమే చర్యలు చేపట్టేలా అధికారులు సిబ్బందికి సూచనలు చేశారు.



# చిట్టి చేతులతో జిఎంసి సాధించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ నవ గుంటూరులో మట్టి గణేష్



**గుంటూరు నగర పాలక సంస్థ సెప్టెంబర్ :11 (మనం న్యూస్ ప్రతినిధి )**చిట్టి చేతులతో జిఎంసి సాధించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ గ్రీన్ గణేష్ కార్యక్రమంతో నవ గుంటూరుకి నూతన అధ్యాయం,నవ గుంటూరులో భాగంగా గ్రీన్ గణేష్ కార్యక్రమంలో శుక్రవారం 55 పాఠశాలల నుండి 25 వేల మంది విద్యార్థులు ఏక కాలంలో మట్టి గణేష్ ప్రతిమల తయారీ. సాంప్రదాయంలోనే పర్యావరణ పరిరక్షణకు మార్గం చూపిన జిఎంసి గ్రీన్ గణేష్ కార్యక్రమం.సగర్వంగా వరల్ బుక్ ఆఫ్ రికార్డ్ నమోదు సర్టిఫికేట్ అందించిన ఆ సంస్థ జాయింట్ సెక్రెటరీ ఎలియాజ్,ప్రత్యేక ఆకర్షణగా ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సైకత వినాయక ప్రతిమ, వేదికపై ఏర్పాటు చేసిన మట్టి విగ్రహం, పెయింటింగ్.హర్షం వ్యక్తం చేసిన ప్రజా ప్రతినిధులు.రికార్డ్ సాధనతో పాటు నగరంలో 25 వేల కుటుంబాలకు పర్యావరణహిత గణేష్ ప్రతిమలు చేరడంపై ఆనందం వ్యక్తం చేసిన కమిషనర్ మయూర్ అశోక్ .కార్యక్రమ విజయవంతంలో కృషి చేసిన విద్యా సంస్థల యాజమాన్యాలకు, జిఎంసి, విద్యా శాఖ అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలిపిన కమిషనర్ గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నవ గుంటూరులో భాగంగా శుక్రవారం నగరంలోని 55 పాఠశాలల నుండి 25 వేల మంది విద్యార్థులు గ్రీన్ గణేష్ స్ఫూర్తితో చేసిన మట్టి విగ్రహాల తయారీ కార్యక్రమమం వరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు అయింది. కార్యక్రమం సెంట్రలైజ్డ్ గా పర్యవేక్షణ చేసిన ఎన్టీఆర్ స్టేడియంలో నగర కమిషనర్ కె.మయూర్ అశోక్, గుంటూరు పశ్చిమ, తూర్పు, ప్రత్తిపాడు నియోజకవర్గాల శాసనసభ్యులు గళ్ళా మాధవి, నసీర్ అహ్మద్, బూర్ల రామాంజనేయులు,ఏపీటిఎస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు,ఎన్టీఆర్ స్టేడియం సెక్రెటరీ వజ్జా రామకృష్ణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ పాటిస్తూ పండగలను నిర్వహించడం పై నేటి తరానికి అవగాహన కల్గించడమే గ్రీన్ గణేష్ కార్యక్రమ లక్ష్యమన్నారు.గ్రీన్ గణేష్ ద్వారా రికార్డ్ సాధనతో పాటు పర్యావరణం కాపాడాలనే నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లామన్నారు.25 వేల మంది విద్యార్థులు చేసిన మట్టి గణపతుల ద్వారా 25 వేల కుటుంబాల్లో ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ లేదా రసాయన రంగుల విగ్రహాలను దూరం చేశామన్నారు. ఇప్పటికే నగరంలో 20 వేల మొక్కలు నాటడం,సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదం అమలు చేస్తున్నామన్నారు. రానున్న కాలంలో ప్రజల భాగస్వామ్యంతో నవ గుంటూరుని సాధించుకుందామని పిలుపునిచ్చారు. పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు గల్లా మాధవి మాట్లాడుతూ, సాంప్రదాయంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించినా, పర్యావరణ రక్షణకు గ్రీన్ గణేష్ కార్యక్రమం చేపట్టినా జిఎంసికే సాధ్యమన్నారు. బుద్ధి, సిద్దికి ప్రతీకగా నిలిచే వినాయకుని వేడుకలు మట్టి విగ్రహాలతో చేసుకోవడం ద్వారా దేవుని దీవెనలతో పాటు ప్రకృతి రక్షణలో పాలుపంచుకున్నట్లేనన్నారు. ఇటీవల గుంటూరు నగరం స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ అవార్డ్ లను జాతీయ స్థాయిలో దక్కించుకొని,ప్రస్తుతం గ్రీన్ గణేష్ కార్యక్రమం ద్వారా ప్రజలకు పర్యావరణ పరిరక్షణ భాధ్యతను తెలియచెస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలనే పూజించాలని కోరారు.తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు నసీర్ అహ్మద్ మాట్లాడుతూ,రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా గ్రీన్ గణేష్ పేరుతో 25 వేల మట్టి విగ్రహాలను విద్యార్థులతో చేయించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల భాగస్వామ్యం ద్వారా భవిష్యత్ లో వారు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావడానికి వీలు కల్గుతుందని పేర్కొన్నారు. రానున్న కాలంలో పర్యావరణహితంగా జిఎంసి మరిన్ని కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ,భవిష్యత్ కి బంగారు బాటలు వేసేలా జిఎంసి గ్రీన్ గణేష్ కార్యక్రమం నిలుస్తుందన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న 25 వేల మంది విద్యార్థులు రానున్న కాలంలో గ్రీన్ అంబాసిడర్ లు గా నిలిస్తే ప్లాస్ట ఆఫ్ ప్యారీస్,రసాయన రంగులు వినియోగించని నగరంగా గుంటూరుని తీర్చిదిద్దుకుంటా మన్నారు. ఏపీటిఎస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ మాట్లాడుతూ, గ్రీన్ గణేష్ కార్యక్రమం గుంటూరు నగరానికే గర్వకారణంగా నిలుస్తుందన్నారు.25 వేల మంది చిన్నారులు ఎంతో ఆసక్తితో చేసిన వినాయక విగ్రహాలు ఆయా కుటుంబాల నుండి ప్లాస్ట ఆఫ్ ప్యారీస్ ని దూరం చేయవచ్చన్నారు. అనంతరం వరల్ బుక్ ఆఫ్ రికార్డ్, లండన్ జాయింట్ సెక్రెటరి ఎలియాజ్ మాట్లాడుతూ,గతంలో 8,750 మందిలో మట్టి విగ్రహాల తయారీ వరల్ రికార్డ్ కాగా ప్రస్తుతం గుంటూరు నగరపాలక సంస్థ 25 వేల మంది విద్యార్థులతో ఏక కాలంలో చేసిన మట్టి గణపతి ప్రతిమల తయారీని అధికారికంగా వరల్ రికార్డ్ నమోదుని ప్రకటిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సైకత వినాయక ప్రతిమ,వేదికపై ఏర్పాటు చేసిన మట్టి విగ్రహం, పెయింటింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.కార్యక్రమంలో జిఎంసి అదనపు కమిషనర్ జి.సాంబశివరావు, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, సిటి ప్లానర్ రాంబాబు,ఎస్ఈ సుందర్రామిరెడ్డి ,సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ,ఉపా సెల్ పిఓ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.



## NAME CHANGE

...............

**VENKATA SIVA TRINAGA CHAN–RIKA KONAKALLA, have changed my name to CHAN–RIKA KAMBHAMPATI and shall hereafter be known as CHAN–RIKA KAMBHAMPATI for all purposes.**

**Old Name: VENKATA SIVA TRINAGA CHAN–RIKA KONAKALLA**

**New Name: CHAN–RIKA KAMBHAMPATI**

## Name Changes

IN THE SUPERIOR COURT OF FORSYTH COUNTY STATE OF GEORGIA

In re the Name Change of

Venkata Siva Trinaga Chandrika Konakalla,

Petitioner

Civil Action file No 25CV-1678-3

**NOTICE OF PETITION TO CHANGE NAME**

An action was filed in the Superior Court of Forsyth County on Sept. 19, 2025, to change the Petitioner's name as follows:

Petitioner's name: Venkata Siva Trinaaa Chandrika Konakalla

Desired new name: Chandrika Kambhampati

Any interested party has the right to appear in this case and file objection before the final judgment is ordered in this case.

Dated: 9/18/2025

Venkata Siva Trinaga Chandrika Konakalla

Petitioner, Prose

Name: Venkata Siva Trinaga Chandrika Konakalla

Address: 4870 Sabino Bend

Cumming GA 30040

Phone: (706) 588-9368

E m a i l : konakalla.chandrika99@gmail.com

**152221 10/1, 8, 15, 22**

# 16 నుంచి మున్సిపాలిటీలో రెవెన్యూ మేళా

## మున్సిపల్ కమిషనర్ ప్రసాద్

**జగ్గయ్యపేట సెప్టెంబర్ 11 మనం న్యూస్:** ఈనెల 16 నుంచి మూడు రోజులపాటు మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ మేళా నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ పి వి వి డి ప్రసాద్ తెలిపారు. ఈనెల 16 17 18 వ తేదీలలో పురపాలక సంఘు కార్యాలయం నందు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ రెవెన్యూ మేళాలో ఆస్తి పన్ను పేరు మార్పులు సంబంధించి లేదా కొత్త ఆస్తి పన్నుల విధింపు తదితర రెవెన్యూ విభాగ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ఈ రెవెన్యూ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ప్రసాద్ కోరారు.



## వార్డుల పెంపుపై 14 అభ్యంతరాలు స్వీకరణ



వియంసి కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ,సెప్టెంబర్,11,(మనం న్యూస్): విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వార్డుల సంఖ్యను 64 నుంచి 86కు పెంచే ప్రతిపాదనపై ప్రజల నుంచి మొత్తం 14 అభ్యంతరాలు అందినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం నాడు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు . ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డుల పునర్విభజనకు సంబంధించిన ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసి, ఈ ప్రాథమిక నోటిఫికేష్ప ప్రజలు తమ అభ్యంతరాలు, సూచనలు తెలియజేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని . ఈ నేపథ్యంలో నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, సంబంధిత వర్గాల నుంచి మొత్తం 14 అభ్యంతరాలు నగరపాలక సంస్థకు అందాయని అన్నారు.

## వేదాద్రి కృష్ణానదిలో వినాయక నిమజ్జనాలపై సమీక్ష

జగ్గయ్యపేట సెప్టెంబర్ 11 మనం న్యూస్: ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, వేదాద్రి గ్రామంలోని పవిత్ర కృష్ణా నదీ తీరమున వెంచేసియున్న పంచ నారసింహ క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానముకు పక్కనే ఉన్న కృష్ణా నదిలో వినాయక నిమజ్జనాల సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తలు ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సోమవారం వినాయక చవితిని పురస్కరించుకొని పూజల అనంతరం గణనాధులను నిమజ్జనం చేసేందుకు భక్తులు వివిధ ప్రాంతముల నుండి వచ్చి వేదాద్రి వద్ద కృష్ణా నదిలో నిమజ్జనం చేస్తూ ఉంటారు. వినాయక నిమజ్జన కార్యక్రమములకు చేయు ఏర్పాట్ల విషయమై నందిగామ ఆర్డీవోజీ. అనిల్ కుమార్, అధ్యక్షతన దేవస్థాన కార్యాలయం నందు వివిధ ప్రభుత్వ శాఖలతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. అన్ని శాఖల వారికి వారి వారి శాఖల తరుపున చేయు ఏర్పాట్ల గురించి చర్చించి తగు సూచనలు జారీ చేసారు, ఈ సమీక్షా సమావేశమునకు పోలీస్ శాఖ నుండి నందిగామఏ.సి.పి, సి.హెచ్ శ్రీనివాసరావు , జగ్గయ్యపేటసి.ఐ పి వెంకటేశ్వర రావు , జగ్గయ్యపేట, యమ్.ఆర్వో యస్. శిరీష ,



యమ్.పి.డి ఓ ఏ. అరుణ్ కుమార్ , తదితర ప్రభుత్వ అధికారులు మరియు కెసిపి నుండి, దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ శ్రీమతి వెలగపూడి లక్ష్మణఇందిర దత్తు తరుపున రామ్ ప్రసాద్ , ఆల్ట్రా టెక్ ఫ్యాక్టరీ, రామకో ఫ్యాక్టరి వారు పాల్గొన్నారు. ఆర్డీవో అనిల్ కుమార్ ఫ్యాక్టరి వారిని సదరు నిమజ్జన కార్యక్రమములకు వారి వంతు సహాయ సహకారములు అందించ వలసినదిగా కోరారు. యజమాన్యానికి తెలియపరిచి తగు ఏర్పాట్లు చేయగలమని పలు కంపెనీల వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కనూరి సురేష్ బాబు ఆలయం వద్ద చేసే ఏర్పాట్లను వివరించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్‌లో ప్రజల నుంచి వినతుల స్వీకరణ
## వినతులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు



ఎమ్మెల్యే డా. బూర్ల రామాంజనేయులు

గుంటూరు,సెప్టెంబర్11(మనంప్రతినిధి): శుక్రవారం గుంటూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్లో ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే డా.బూర్ల రామాంజనేయులు, పాల్గొని ప్రజల నుంచి వచ్చిన వివిధ సమస్యలకు సంబంధించిన వినతులను స్వయంగా స్వీకరించారు.ఇళ్ల స్థలాలు,ఇళ్ల నిర్మాణం, పెన్షన్లు, భూ సమస్యలు వంటి 24 అంశాలకు సంబంధించి ప్రజలు తమ సమస్యలను అర్జీల ద్వారా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి, వారికి సత్వర సేవలు అందిస్తూ పారదర్శకమైన ,జవాబుదారీతనంతో కూడిన పాలనను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అందిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రజలు అందించే ప్రతి వినతిని పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తున్నామని పేర్కొన్నారు.( ప్రజా దర్బార్లో అందిన కొన్ని వినతులపై సంబంధిత శాఖల అధికారులతో ఎమ్మెల్యే గారు తక్షణమే మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పెద్ద ఎత్తున ప్రజలు, అభిమానులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## డోర్ టు డోర్ కార్యక్రమం పూర్తి చేసిన టీడీపీ శ్రేణులకు ప్రత్యేక గుర్తింపు



వెలిగొండ, శ్రీశైలం పర్యటన ప్రకటించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు పశ్చిమ సెప్టెంబర్: 11 (మనం న్యూస్ ప్రతినిధి) నియోజకవర్గంలోని ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమాన్ని 100% పూర్తి చేసిన టీడీపీ శ్రేణులతో కలిసి వెలిగొండ ప్రాజెక్టు సందర్శించనున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించి, ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రజల నుండి అర్జీలు స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన పలువురు చిరువ్యాపారులకు జీవనాధారంగా మూడు తోపుడు బండ్లను అందజేశారు.అనంతరం పార్టీ నేతలు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా ఎన్టీఆర్ భరోసా కొత్త పెన్షన్ల నమోదు ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో, డివిజన్లలో ఇంటింటికి వెళ్లి అర్హులైన పేదలను గుర్తించి పెన్షన్ దరఖాస్తులు చేసుకునేలా సహాయం అందించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు.ఇటీవల చేపట్టిన ఇంటింటికి కూటమి ప్రభుత్వం - సంక్షేమ విజయాలు కార్యక్రమాన్ని గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో విజయవంతంగా పూర్తి చేసిన బూత్ కన్వీనర్లు,బూత్ ఇన్చార్జీలు,క్లస్టర్ ఇన్చార్జీలు, పార్టీ అధ్యక్షులు మరియు కార్యకర్తలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను చేరవేయడంలో వారు చూపిన అంకితభావం ప్రశంసనీయమని అన్నారు. వారి సేవలకు గుర్తింపుగా సెప్టెంబర్ 13 (ఆదివారం) న ప్రత్యేక పర్యటనను ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రకటించారు. ఈ పర్యటనలో డోర్ టు డోర్ కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేసిన నాయకులు, కార్యకర్తలు వెలిగొండ ప్రాజెక్టును సందర్శించడంతో పాటు శ్రీశైలం శ్రీ మల్లికార్జున స్వామివారి దర్శనం చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.వెలిగొండ ప్రాజెక్టు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టికి నిదర్శనమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రాష్ట్ర వ్యవసాయాభివృద్ధికి,లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించడంలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు.ఈ చారిత్రాత్మక ప్రాజెక్టును పార్టీ కార్యకర్తలు ప్రత్యక్షంగా వీక్షించి దాని ప్రాముఖ్యతను తెలుసుకోవాలనే ఉద్దేశంతోనే ఈ పర్యటనను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పార్టీ శ్రేణులు మరింత చురుకుగా పనిచేయాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు.

## ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి దోమల వల్ల కలిగే వ్యాధులను నిర్మూలిద్దాం

విజయవాడ,సెప్టెంబర్, 11,మనం న్యూస్: విజయవాడ నగరంలో దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా, చికున్గున్యా వంటి వ్యాధులను సమర్థవంతంగా నివారించేందుకు ప్రతి ఇంటిలో ప్రతి శుక్రవారం డ్రై డేను తప్పనిసరిగా పాటించాలని విజయవాడ నగరపాలక సంస్థ బయాలజిస్ట్ సూర్యకుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం దావు బుచయ్య కాలనీ, మధురా నగర్ పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు దోమల నివారణపై సూచనలు అందించారు. ఈ సందర్భంగా బయాలజిస్ట్ సూర్యకుమార్ మాట్లాడుతూ నగరంలో దోమల ఉత్పత్తిని అరికట్టేందుకు విజయవాడ నగరపాలక సంస్థ శాస్త్రీయ పద్ధతుల్లో విస్తృత చర్యలు చేపడుతోందన్నారు. ప్రధాన కాలువల్లో పూడిక తొలగింపు చేపట్టి ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా నిరంతర చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ట్రాక్టర్ ఆధారిత ప్రత్యేక యంత్రాలు, బోట్ల సహాయంతో కాలువల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్కలు, చెత్తాచెదారం, ఇతర వ్యర్థాలను తొలగిస్తున్నామని చెప్పారు. సిబ్బంది చేరుకోలేని ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా ఎంఎల్ ఆయిల్ స్ప్రే చేసి దోమల లార్వా పెరగకుండా నివారణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అదేవిధంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో నిరంతరం ఫాగింగ్, యాంటీ లార్వల్ స్ప్రేయింగ్ నిర్వహించడంతో పాటు, దోమల లార్వాను ఆహారంగా తీసుకునే గాంబూసియా చేపలను నీటి వనరుల్లో విడిచిపెట్టి జీవసంబంధిత పద్ధతులను కూడా అమలు చేస్తున్నామని వివరించారు.నగరపాలక సంస్థ చర్యలతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి ఇంటిలో వారానికి ఒకరోజు, ముఖ్యంగా ప్రతి శుక్రవారం 'డ్రై డే'గా పాటించి, ఇంటి లోపల, బయట, డాబాపై మరియు పరిసర ప్రాంతాల్లో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. వాడుకలో లేని బకెట్లు, మగ్గులు, తొట్లు, డ్రమ్ములు, పూల కుండీలు, కొబ్బరి చిప్పలు, టైర్లు, కూలర్లు, ఫ్రిజ్ ట్రేలు, నీటి నిల్వ ఉండే ఇతర పాత్రలను ప్రతి శుక్రవారం తప్పనిసరిగా పరిశీలించి వాటిలోని నీటిని పూర్తిగా పారబోయాలని సూచించారు. కేవలం ఐదు నుంచి ఏడు రోజుల పాటు నిల్వ ఉన్న నీటిలోనే దోమల లార్వా వేగంగా అభివృద్ధి చెందుతుందని, అందువల్ల వారానికి ఒకసారి నీటి నిల్వలను తొలగించడం ద్వారా దోమల ఉత్పత్తిని గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా అధికారులు ఇంటింటికీ వెళ్లి నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి ప్రజలకు ప్రత్యక్షంగా చూపిస్తూ, వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం ద్వారా దోమల వ్యాప్తిని శాశ్వతంగా నియంత్రించవచ్చని వివరించారు. పరిశుభ్రమైన పరిసరాలు, ప్రజల అప్రమత్తత, నగరపాలక సంస్థ చర్యలు కలిసివస్తేనే దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను పూర్తిగా నియంత్రించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బయాలజిస్ట్ తో పాటు జోనల్ కమీషనర్ కె. ప్రభుదాస్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, మలేరియా విభాగం సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.





# విద్య పరిశోధనలకు పుట్టినిల్లు... ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

## విద్యార్థులకు చేరువగా మరింత ముందుకు సాగాలి
## ఎంతో మంది విద్యావేత్తలను అందించిన ఘనత
## విద్యతోనే సమాజా అభివృద్ధి
## గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్


**గుంటూరు,(మనం ప్రత్యేక ప్రతినిధి):** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తన ఐదు దశాబ్దాల ఘనమైన ప్రస్థానాన్ని స్ఫూర్తిగా తీసుకుని, భవిష్యత్తులో విద్య, పరిశోధన, ఆవిష్కరణలు, సాంకేతికత ఆధారిత విద్య,నైపుణ్యాభివృద్ధితో పాటు సామాజిక పరివర్తన రంగాల్లో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ మరియు విశ్వవిద్యాలయ కులాధిపతి ఎస్. అబ్దుల్ నజీర్ ఆకాంక్షించారు.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొన్న గవర్నర్, ఐదు దశాబ్దాలుగా ఉన్నత విద్య, పరిశోధన, సామాజిక అభివృద్ధి రంగాల్లో విశ్వవిద్యాలయం అందిస్తున్న సేవలను అభినందించారు. ఈ చారిత్రాత్మక మైలురాయిని చేరుకున్న సందర్భంగా వైస్-చాన్సలర్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, పూర్వ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఐదు దశాబ్దాల ప్రస్థానం. 1967లో నల్లపాడులో ఆంధ్ర విశ్వవిద్యాలయం పోస్ట్గ్రాడ్యుయేట్ సెంటర్గా ప్రారంభమైన సంస్థ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 1976లో సంపూర్ణ విశ్వవిద్యాలయంగా రూపుదిద్దుకుందని గవర్నర్ తెలిపారు. 1976 సెప్టెంబర్ 11న అప్పటి భారత రాష్ట్రపతి ఫఖ్రుద్దీన్ అలీ అహ్మద్ చేతుల మీదుగా విశ్వవిద్యాలయం అధికారికంగా ప్రారంభమైందన్నారు.కేవలం 10 విభాగాలు, 600 మంది విద్యార్థులతో ప్రారంభమైన విశ్వవిద్యాలయం నేడు 6,000 మంది విద్యార్థులు,100 మంది పరిశోధక విద్యార్థులతో విస్తరించడం దాని విశేష ప్రగతికి నిదర్శనమని పేర్కొన్నారు.ఆచార్య నాగార్జున వారసత్వానికి ప్రతీకగా,మహోన్నత బౌద్ధ తత్వవేత్త, పండితుడు ఆచార్య నాగార్జున గౌరవార్థం 2004లో విశ్వవిద్యాలయానికి ఆయన పేరు పెట్టిన విషయాన్ని గవర్నర్ ప్రస్తావించారు. ఆచార్య నాగార్జున భారతీయ తత్వచింతనకు, ముఖ్యంగా మాధ్యమక తత్వశాస్త్రానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొంటూ, ఆయనకు తగిన నివాళిగా విశ్వవిద్యాలయంలో 'సెంటర్ ఫర్ బౌద్ధిస్ట్ స్టడీస్' ఏర్పాటు చేసే అవకాశాన్ని పరిశీలించాలని సూచించారు.

### న్యాక్ ఎ+తో విశిష్ట గుర్తింపు...

విద్యా ప్రమాణాలు, పరిశోధన మరియు సంస్థాగత పనితీరులో విశ్వవిద్యాలయం సాధించిన గుర్తింపులను గవర్నర్ ప్రశంసించారు.2024లో న్యాక్ ౨ాఅఅఇ ఎ+ గ్రేడ్ను 4.00కి 3.46 సిజిపిఎతో సాధించిందని తెలిపారు. అలాగే క్యూయస్ అసియా ర్యాంకింగ్ 2026లో 761-770 బ్యాండ్లో స్థానం సంపాదించి, ఆంధ్రప్రదేశ్లో అత్యున్నత ర్యాంక్ పొందిన విశ్వవిద్యాలయంగా నిలిచిందన్నారు. ఎన్ ఐ ఆర్ ఎఫ్ ర్యాకింగ్ 2025లో ఓవరల్ క్యాటగిరిలో 101-150 బ్యాండ్లో, ఆంధ్రప్రదేశ్లోని విశ్వవిద్యాలయాల్లో రెండవ స్థానాన్ని సాధించడం విశ్వవిద్యాలయ విద్యా ప్రగతికి ప్రతిబింబమని పేర్కొన్నారు. బోధన, పరిశోధన విశ్వవిద్యాలయానికి రెండు కళ్ల వంటివిబోధన మరియు పరిశోధన ఏ విశ్వవిద్యాలయానికైనా రెండు కళ్ల వంటివని గవర్నర్ అన్నారు.సమకాలీన సవాళ్లను పరిష్కరించేలా ప్రాథమిక,అనువర్తిత పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు .విద్యార్థుల్లో విమర్శనాత్మక ఆలోచన,ఆవిష్కరణాత్మక దృక్పథం,సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంపొందించడంతో పాటు, విద్యను వాస్తవ ప్రపంచ అవసరాలతో అనుసంధానించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్య, ఐదు దశాబ్దాల వారసత్వాన్ని కలిగిన విశ్వవిద్యాలయం సమాజంలోని వివిధ వర్గాలకు నాణ్యమైన ఉన్నత విద్యను మరింత విస్తృతంగా అందించేందుకు కృషి చేయాలని గవర్నర్ అన్నారు. స్వర్ణోత్సవం గత విజయాలను జరుపుకునే సందర్భం మాత్రమే కాదని, భవిష్యత్తు పట్ల విశ్వవిద్యాలయం తన నిబద్ధతను పునరుద్ఘాటించుకునే అవకాశమని పేర్కొన్నారు. ఆవిష్కరణలు, ఉన్నత స్థాయి పరిశోధన, పారిశ్రామికవేత్తల అభివృద్ధి, సాంకేతికత ఆధారిత విద్య, నైపుణ్యాభివృద్ధి, సామాజిక పరివర్తన వంటి రంగాలకు రాబోయే కాలంలో మరింత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు

.ప్రముఖులను తీర్చిదిద్దిన విశ్వవిద్యాలయం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అనేక మంది ప్రముఖులను దేశానికి అందించిందని గవర్నర్ పేర్కొన్నారు. భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ ఎన్.వి. రమణ,వివిధ హైకోర్టుల న్యాయమూర్తులు, మంత్రులు ,ఐఏఎస్ ,ఐపీఎస్, అధికారులు,సాయుధ దళాల అధికారులు,వివిధ విశ్వవిద్యాలయాల వైస్-చాన్సలర్లు, శాస్త్రవేత్తలు, కార్పొరేట్ రంగ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు తదితరులు విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థులుగా ఉన్నారని తెలిపారు.స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ 2047కు విశ్వవిద్యాలయం సహకారం.గొప్ప విద్యా వారసత్వం, విస్తరిస్తున్న పరిశోధనా సామర్థ్యం ,అంకితభావంతో పనిచేస్తున్న అధ్యాపకులు, సిబ్బంది మరియు సమ్మిళిత, నాణ్యమైన విద్య పట్ల నిబద్ధతతో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందని గవర్నర్ విశ్వాసం వ్యక్తం చేశారు.జ్ఞాన ఆధారిత, సమ్మిళిత, ప్రగతిశీల సమాజ నిర్మాణంతో పాటు స్వర్ణాంధ్ర మరియు వికసిత్ భారత్ 2047 లక్ష్యాల సాధనలో విశ్వవిద్యాలయం తన వంతు కీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు. స్వర్ణోత్సవం సందర్భంగా విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేసిన ప్రతి ఒక్కరి సేవలను గుర్తుచేసుకుంటూ, భవిష్యత్తులో విశ్వవిద్యాలయాన్ని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు సమిష్టిగా కృషి చేయాలని గవర్నర్ పిలుపునిచ్చారు.








# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ గడువు ముగిసింది

**అక్టోబరు 5 వరకు అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం**

**అక్టోబరు 9న తుది ఓటర్ల జాబితా ప్రచురణ**

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి.లక్ష్మీశ**



విజయవాడ: సెప్టెంబర్ 11,(మనం న్యూస్)జిల్లాలో భారత ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ (సర్ )లో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణకు నిర్ణయించిన గడువు గురువారం అర్ధరాత్రితో (10.09.2026) ముగిసిందని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా.జి.లక్ష్మీశ తెలిపారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. అర్హత కలిగిన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించడంతో పాటు, మరణించిన వారు, శాశ్వతంగా వలస వెళ్లిన వారు, బదిలీ అయిన వారు, ఇతర కారణాల వల్ల అనర్హులైన వారి పేర్లను నిబంధనల ప్రకారం తొలగించే చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ప్రారంభమైన నాటి నుంచి కొత్తగా ఓటు నమోదు చేసుకోవడానికి ఫారం-6 కింద మొత్తం 40,802 దరఖాస్తులు అందాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. వీటిలో ఇప్పటికే 27,224 దరఖాస్తులను పరిష్కరించినట్లు వెల్లడించారు. మిగిలిన దరఖాస్తులను కూడా ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల ప్రకారం పరిశీలించి, అర్హత ఉన్న దరఖాస్తుదారులకు ఓటు హక్కు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మరణించిన, బదిలీ అయిన, శాశ్వతంగా వలస వెళ్లిన లేదా ఇతర కారణాల వల్ల అనర్హులైన వ్యక్తుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించేందుకు ఫారం-7 కింద మొత్తం 21,023 దరఖాస్తులు అందినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు నిబంధనల ప్రకారం పరిశీలించి, వాస్తవాలను నిర్ధారించిన అనంతరం మాత్రమే తగిన నిర్ణయం తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఓటర్ల నివాస మార్పులు, ఓటరు గుర్తింపు కార్డు రీప్లేస్మెంట్, ఓటరు జాబితాలోని వివరాల సవరణలు, ఇతర మార్పుల నమోదు కోసం ఫారం-8 కింద 44,638 దరఖాస్తులు అందినట్లు డా.జి.లక్ష్మీశ తెలిపారు. అర్హత కలిగిన ఓటర్ల వివరాలు సక్రమంగా ఉండేలా, ఒకే వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు ఉండకుండా, ఓటర్ల జాబితా నాణ్యతను మెరుగుపరిచే దిశగా ఈ దరఖాస్తులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణకు ముందు అందిన దరఖాస్తులతో కలిపి ప్రస్తుతం ఫారం-6కు సంబంధించిన 10,330 దరఖాస్తులు, ఫారం-7కు సంబంధించిన 982 దరఖాస్తులు, ఫారం-8కు సంబంధించిన 7,447 దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ దరఖాస్తులను నిర్ణీత నిబంధనల ప్రకారం పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటున్నారని ఆయన వివరించారు. ముసాయిదా ఓటర్ల జాబితాపై స్వీకరించిన అభ్యంతరాలు, ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరించే ప్రక్రియ అక్టోబరు 5, 2026 వరకు కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఓటర్ల జాబితాలో అర్హత కలిగిన ఏ ఒక్కరి పేరు కూడా అన్యాయంగా తొలగించబడకుండా, అదే సమయంలో అనర్హుల పేర్లు జాబితాలో కొనసాగకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా సమగ్రంగా పరిశీలన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్యుమరేషన్ పత్రాలలో లోపాలు ఉన్నట్లు గుర్తించిన 1,94,681 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. నోటీసులు అందుకున్న వారిలో ఇప్పటికే 1,83,300 మంది ఓటర్లకు సంబంధించిన విచారణ ప్రక్రియ పూర్తయిందని ఆయన వెల్లడించారు. సంబంధిత ఓటర్లు సమర్పించిన పత్రాలు, వివరాలను అధికారులు పరిశీలించి నిబంధనల ప్రకారం నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్యుమరేషన్ ప్రక్రియలో భాగంగా నోటీసులు జారీ చేసిన ఓటర్లలో, అవసరమైన సరైన పత్రాలు సమర్పించకపోవడం మరియు నిబంధనలకు అనుగుణంగా అర్హతను నిరూపించుకోలేకపోవడం వంటి కారణాలతో 6,280 మందిని అనర్హులుగా తేల్చినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అయితే ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి కేసును నిబంధనల మేరకు పరిశీలించిన తరువాత మాత్రమే తుది నిర్ణయం తీసుకుంటున్నామని, అర్హులైన ఓటర్ల హక్కులను పరిరక్షించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. ముసాయిదా ఓటర్ల జాబితాపై వచ్చిన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం, పెండింగ్లో ఉన్న ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తుల పరిశీలన, ఎన్యుమరేషన్ పత్రాల పరిశీలన తదితర ప్రక్రియలను పూర్తి చేసిన అనంతరం 2026 అక్టోబరు 9వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా. జి. లక్ష్మీశ తెలిపారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ప్రజలందరూ సహకరించాలని, అర్హత కలిగిన ప్రతి పౌరుడు తన పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలని ఆయన సూచించారు. ఓటర్ల జాబితాలో ఏవైనా తప్పులు, అభ్యంతరాలు ఉంటే ఎన్నికల సంఘం నిర్దేశించిన విధానంలో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడం, ఓటర్ల జాబితాను పారదర్శకంగా మరియు తప్పులులేకుండా రూపొందించడం ఎన్నికల యంత్రాంగం ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ స్పష్టం చేశారు.

### వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలి




**గుంటూరు అమరావతి, సెప్టెంబర్ :11 (మనం న్యూస్ ప్రతినిధి):** వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ డా.పి. క్రిష్ణయ్య పిలుపునిచ్చారు.వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో అమరావతి సచివాలయంలోని మూడో బ్లాక్లో సచివాలయ ఉద్యోగులకు విత్తనాలతో కూడిన సుమారు 3 వేల మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేశారు.గుంటూరు కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ అధికారి ఎం డి నజీనా బేగం, నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏపీపీసీబీ చైర్మన్ డా.పి. క్రిష్ణయ్య మాట్లాడుతూ.. వినాయక చవితి, దసరా వంటి పండుగల సందర్భంగా పెద్ద సంఖ్యలో విగ్రహాలు తయారవుతున్నాయని, అనంతరం వాటిని నదులు, చెరువులు, కాలువల్లో నిమజ్జనం చేయడం మన సంప్రదాయంలో భాగమని తెలిపారు. అయితే రసాయనిక రంగులు, ఇతర హానికరమైన పదార్థాలతో తయారు చేసిన విగ్రహాలను నీటి వనరుల్లో నిమజ్జనం చేయడం వల్ల నీటి కాలుష్యం ఏర్పడే అవకాశం ఉందన్నారు. రసాయనిక రంగులతో కూడిన విగ్రహాల నిమజ్జనం వల్ల చెరువులు, నదులు కలుషితం కావడంతో పాటు భూగర్భ జలాలపై కూడా ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆయన వివరించారు. అందువల్ల సంప్రదాయాన్ని కాపాడుకుంటూనే సహజ పదార్థాలతో తయారు చేసిన పర్యావరణహిత మట్టి విగ్రహాలను ఉపయోగించాలని సూచించారు. ఇందులో భాగంగానే ఏపీపీసీబీ ఆధ్వర్యంలో విత్తనాలతో కూడిన మట్టి గణపతులను రూపొందించి సచివాలయ ఉద్యోగులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని చైర్మన్ తెలిపారు.ప్రతి గణపతి విగ్రహంలో ఒక విత్తనాన్ని ఉంచి అందిస్తున్నామని, నిమజ్జనం అనంతరం ఆ విత్తనం మొలకెత్తి మొక్కగా ఎదిగేలా వీటిని రూపొందించినట్లు చెప్పారు. భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా పెద్దపీట వేయాలి. కాలుష్యాన్ని తగ్గించడం,నీటి వనరులను పరిరక్షించడం, పచ్చదనాన్ని పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని డా.పి. క్రిష్ణయ్య పేర్కొన్నారు .ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్,పర్యావరణ పరిరక్షణకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. వారి స్ఫూర్తితో ప్రజలందరూ పర్యావరణహిత వినాయక చవితిని జరుపుకోవాలని చైర్మన్ కోరారు.వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతులను వినియోగించడం, రసాయనిక రంగులకు దూరంగా ఉండటం, నీటి వనరులను కాలుష్యం చేయకుండా నిమజ్జనం నిర్వహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# సూరంపల్లి రైతులకు దక్కిన పంట డబ్బులు

**కౌలు రైతు సంఘం పోరాటానికి విజయం**



**కృష్ణ :గన్నవరం: సెప్టెంబర్ 11(మనం న్యూస్ ):** సూరంపల్లి రైతు సేవా కేంద్రం (ఆర్ఎస్కే) లో జరిగిన అవినీతిపై కౌలు రైతు సంఘం చేపట్టిన సుదీర్ఘ పోరాటం ఫలించింది. ఖరీఫ్, రబీ సీజన్లలో తాము విక్రయించిన ధాన్యానికి సంబంధించిన నగదు అధికారుల నిర్లక్ష్యం, ఆర్ఎస్కే నిర్వాహకుల అవినీతి కారణంగా పక్కదారి పట్టడంతో బాధితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. న్యాయం కోసం అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో, కౌలు రైతు సంఘం నాయకుల సహకారంతో రైతులు నిరంతర పోరాటం నిర్వహించి ఎట్టకేలకు తమ సొమ్మును సాధించుకున్నారు. బాధిత రైతులు నాగులు, సోమిశెట్టి కాళేశ్వరరావు, శంకరరావు మాట్లాడుతూ, కౌలు వ్యవసాయమే ఆధారంగా జీవిస్తున్న తమకు ఆర్ఎస్కే అవినీతి వల్ల తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు అధికారులను కలిసినా సమస్య పరిష్కారం కాలేదని, కౌలు రైతు సంఘం అండగా నిలిచి పోరాడటంతోనే తమ పంట డబ్బులు చేతికి అందాయని తెలిపారు. పేదలకు, రైతులకు న్యాయం జరగాలంటే కౌలు రైతు సంఘమే నిజమైన అండగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. అనంతరం బాధితులకు డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, తహసీల్దార్ శివయ్యల చేతుల మీదుగా చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. హరిబాబు, రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి సూర్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు టి.వి. లక్ష్మణస్వామి, మండల కార్యదర్శి కైలే ఏసుదాసు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు, కళ్ళం రాంబాబు, సీఐటీయూ నాయకుడు బెజవాడ తాతబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

# విమానాశ్రయ బాధితుల నిరసన పోలీసుల దాడి అరెస్టు



**కృష్ణ :గన్నవరం :సెప్టెంబర్ 11 (మనం న్యూస్):** విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ విస్తరణ క్రమంలో ఇళ్లు కోల్పోయిన దళిత నిర్వాసితులపై గన్నవరం పోలీసులు వ్యవహరించిన తీరు స్థానికంగా తీవ్ర దూమారాన్ని రేపింది. విమానాశ్రయం ముఖద్వారం వద్ద పుట్పాత్పై శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమపై గన్నవరం సీఐ శివప్రసాద్, ఎస్ఐ శ్రీధర్, ఇతర సిబ్బంది దౌర్జన్యానికి దిగారని బాధితులు ఆవేదన వ్యక్తంచేశారు. దళితులమనే వివక్షతోనే తమపై విచక్షణారహితంగా దాడిచేసి, మహిళలని కూడా చూడకుండా ఈడ్చుకెళ్లి ఆటోల్లో పోలీస్ స్టేషన్కు తరలించారని వాపోయారు. తమతో పాటు నిరసనలో పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి. వెంకటేశ్వర్లను కూడా పోలీసులు దుర్భాషలాడుతూ బలవంతంగా అరెస్టు చేశారని మండిపడ్డారు.విమానాశ్రయ విస్తరణ వల్ల 427 దళిత కుటుంబాలు ఉపాధి, ఆవాసాన్ని కోల్పోయి 13 ఏళ్లుగా వీధిన పడ్డాయి. అనాడు హామీలు ఇచ్చి తమను రోడ్డున పడేసిన చంద్రబాబు ప్రభుత్వమే నేడు మళ్లీ అధికారంలో ఉందని, మరి మా సమస్యలు ప్రభుత్వానికి తెలియవా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు, కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్. హరిబాబు, రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి సూర్యానారాయణ, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టీవీ లక్ష్మణస్వామి, స్థానిక నాయకులు బాధితులతో కలిసి పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్పందించిన రెవెన్యూ అధికారులు... ప్రస్తుత పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, నిరసన కారులపై పోలీసులు పాశవికంగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని, బాధితులపై దౌర్జన్యానికి దిగిన సీఐ శివప్రసాద్తో పాటు సంబంధిత పోలీసులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అప్పటికీ సమస్య పరిష్కారం కాకపోతే అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున విమానాశ్రయ ముఖద్వారం వద్దే భారీ నిరసన కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు.

# తల్లిదండ్రుల పేరుతో వృద్ధులకు అన్నపూర్ణ నిత్యాన్నసేవ



- **దాత,దానశీలి ఆకలి గొన్నవారికి అండగా వాణి విద్యానికేతన్ అధినేత నందిగం రవికుమార్**
- **ఇంటి వద్ద వండి ప్రతిరోజూ వృద్ధులకు క్యారేజీ భోజనం**

**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 11 ( మనం న్యూస్ ):** సమాజంలో ఎంతోమంది డబ్బు సంపాదిస్తారు,కానీ కొందరు మాత్రమే ఆ డబ్బుతో పదిమందికి సాయం చేసి మానవత్వాన్ని చాటుకుంటారు.అలాంటి కోవకు చెందిన వ్యక్తే బాపులపాడు మండలం వీరవల్లి గ్రామానికి చెందిన వాణి విద్యానికేతన్ అధినేత నందిగం రవికుమార్. తన తల్లిదండ్రులైన కీర్తిశేషులు నందిగం బాలస్వామి, సీతామహాలక్ష్మి జ్ఞాపకార్థం ఆయన నందిగం బాలస్వామి - సీతామహాలక్ష్మి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేశారు. ఈ ట్రస్ట్ ద్వారా గత కొంతకాలంగా నిరంతరాయంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ తన ఇంటి వద్దే స్వయంగా వంట వండించి,క్యారేజీల్లో సర్ది వీరవల్లి,అంపాపురం గ్రామాల్లోని నిస్సహాయ స్థితిలో ఉన్న 40 మంది వృద్ధులకు ఇంటి వద్దకే వెళ్లి భోజనం క్యారేజ్ లు అందజేస్తున్నారు.వయసు మీదపడి వంట చేసుకోలేని నిరాశ్రయులైన వృద్ధుల ఆకలి తీర్చడమే తన లక్ష్యమని రవికుమార్ తెలిపారు. అమ్మానాన్నల పేరు శాశ్వతంగా నిలిచిపోవాలని వారి ఆశీస్సులతో ఈ సేవా కార్యక్రమం చేస్తున్నానని అన్నారు.డబ్బు సంపాదన కంటే ఒక పేదవాడి ఆకలి తీర్చడంలోనే నిజమైన తృప్తి ఉంది‘ అని ఆయన పేర్కొన్నారు.ఉదయం నుండి వంట ప్రక్రియ యజ్ఞం అయితే వంట పూర్తియైన తరువాత క్యారేజీల్లో పెట్టటం మహా యజ్ఞం తో సమానం. అంతా సిస్టమెటిక్ గా అన్నార్తులను ఎంచుకోవటం నిజమైన అవసరమైన వారికే క్యారేజ్ లు పంపించటం ఆయన నిజాయితీకి నిదర్శనం.నో రికమండేషన్.ఇంకో విషయం ఆయన చేస్తున్న ఈ మహాయజ్ఞంలో భర్తదే, మ్యారేజ్ డే అని దాతలుగా ఎవరైనా ముందుకువస్తే వారికి ఒక రోజు కేటాయిస్తామన్నారు. ఆయన చేస్తున్న ఈ నిస్వార్థ సేవ పట్ల గ్రామస్తులు,పెద్దలు, అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సేవలు యువతకు స్ఫూర్తిదాయకమని పలువురు కొనియాడుతున్నారు.

# జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో 13న మెగా జాబ్ మేళా




- **జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్**

**జగ్గయ్యపేట సెప్టెంబర్ 11 మనం న్యూస్:** జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 13న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జయప్రద ఫౌండేషన్ చైర్మన్, తొండపు దశరథ జనార్ధన్ తెలిపారు. ఈ మేరకు బ్యానర్ లను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా జరిగిన పాత్రికేయుల సమావేశంలో తొండపు దశరథ జనార్ధన్ మాట్లాడుతూ విద్యా వైద్య రంగాలలో అందించుచున్న సేవలతో పాటు యువతకు వారి భవిష్యత్తుకు మంచి అవకాశాలను కల్పించాలనే సంకల్పంతో వారి భవిష్యత్తుకు మంచి బాటలు వేయాల నే ఉద్దేశంతో ఈనెల 13వ తేదీఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, పట్టణంలోని శుభమస్తు కల్యాణ మండపంలో ఈ మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10వ తరగతి నుండి ఐటిఐ, ఇంటర్,డిగ్రీ,పీజీ, డిప్లమో, ఇంజనీరింగ్,చదివిన యువతకు ప్రముఖ టి సి ఎస్, ఇన్ఫోసిస్,యాక్సెంచర్, టీవీఎస్, అపోలో టైర్స్, అమరన్ బ్యాటరీస్,తులసి సీడ్స్, వంటి 20 ప్రముఖ కంపెనీల నుండి వచ్చు ఐటి, నాన్ ఐటి, ఉద్యోగ అవకాశాలను యువత ఉపయోగించుకొన వలసినదిగా కోరారు. అదేరోజు సెలెక్ట్ అయిన వారందరకు అపాయింట్మెంట్ ఆర్డర్ కూడా ఇస్తారని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొన గలరని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు నెట్టెం శివరాం, ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్ల వెంకట నరసింహారావు, నేతలు వడ్లమూడి రాంబాబు ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రశ్నించడం ద్వారానే అభివృద్ధి సాధ్యం : వీరమాచినేని సత్య ప్రసాద్



**హనుమాన్ జంక్షన్: సెప్టెంబర్ 11 ( మనం న్యూస్ ):** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావాలంటే ప్రశ్నించడం ద్వారానే సాధ్యమని ప్రతి ఒక్కరూ తెలియని విషయాన్ని తెలుసుకోవడానికి ఆసక్తి చూపాలని దానికి ప్రశ్నించడం ఒకటే మార్గం అని జనవిజ్ఞాన వేదిక మండల గౌరవాధ్యక్షులు వీరమాచినేని సత్యప్రసాద్ తెలిపారు శుక్రవారం బాపులపాడు మండల స్థాయి జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి మండల స్థాయి పోటీలు నిర్వహించి విజేతలకు సర్టిఫికెట్ మరియు విజ్ఞానదాయకమైన పుస్తకాలు బహుమతి ప్రధానోత్సవం జరిగింది ప్రభుత్వ పాఠశాలలో మరియు ప్రైవేటు పాఠశాల నుంచి 8 9 10 తరగతిలో విద్యార్థులు ఒక జట్టుగా ఏర్పడి పోటీలో పాల్గొన్నారు మండల ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల జట్లు త్వరలో ఉయ్యూరులో నిర్వహించబోయే జిల్లా స్థాయికి అర్హత సాధిస్తారని మండల అధ్యక్షులు వి డి ఎస్ ప్రసాద్ తెలిపారు మండలంలో వివిధ పాఠశాల విద్యార్థులకు ప్రశ్నాపత్రాలు పంపిణీ చేసి సైన్స్ విషయాలను విద్యార్థులకు అర్థవంతంగా తెలియజేస్తూ పాఠశాల దశ నుంచి శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని మండల ప్రధాన కార్యదర్శి దారపురెడ్డి భాస్కరరావు విద్యార్థులకు సూచించారు జిల్లా స్థాయికి అర్హత మండల ప్రథమ స్థానం సాధించిన ప్రైవేటు పాఠశాలలు ఫ్రాంక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ అంపాపురం ప్రథమ స్థానం సాయి గీతాంజలి హైస్కూల్ హనుమాన్ జంక్షన్ ద్వితీయ స్థానం శ్రీ విజ్ఞాన్ హై స్కూల్ రేమల్లి తృతీయ స్థానం సాధించగా ప్రభుత్వ పాఠశాలలో జడ్పీహెచ్ఎస్ వీరవల్లి జడ్పీహెచ్ఎస్ వేలేరు జడ్పీహెచ్ఎస్ బాపులపాడు ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించారు సొంత లాభం కొంత మానుకుని పొరుగు వారికి తోడ్పడవై అన్న గురజాడ సూక్తిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థుల్లో సైన్స్ పట్ల అభిరుచిని పెంచాలని మండల సైన్స్ అధికారి డి మల్లేశ్వరరావు తెలిపారు జె వి వి సభ్యులు కళ్ళేపల్లి నారాయణరావు కుంపటి రవికుమార్, కృష్ణా జిల్లా ప్రవేట్ స్కూల్స్ సెక్రటరీ సంఘోజు పూర్ణచంద్రరావు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్వీఎస్ చలపతిరావు, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# రెండేళ్లుగా ఎర్రకాలువ ప్రక్షాళనపై మున్సిపాలిటీ నిర్లక్ష్యం

- **ఎర్ర కాలువను వెంటనే ప్రక్షాళన చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి**
- **గడపగడపకు ప్రజా పోరుబాట లో తన్నీరు నాగేశ్వరరావు**

**జగ్గయ్యపేట సెప్టెంబర్ 11 మనం న్యూస్:** ఏళ్ల తరబడి ఎర్ర కాలువ ప్రక్షాళన పై మున్సిపాలిటీ నిర్లక్ష్యం గా వ్యవహరిస్తుందని ఎర్ర కాలువను వెంటనే ప్రక్షాళన చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గడప గడపకు ప్రజా పోరుబాట కార్యక్రమం ఆరో రోజు శుక్రవారం సాయంత్రం కొనసాగింది. జగ్గయ్యపేట పట్టణంలోని 28, 29వ వార్డుల్లో ఎర్ర కలవకట్ట, ప్రభుత్వ ఆసుపత్రి వెనుక ప్రాంతం నుంచి కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు వార్డుల్లో పర్యటించి స్థానిక ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాలుగా మున్సిపాలిటీలో ఎర్రకాలువ ప్రక్షాళనకు నిధులు కేటాయించినప్పటికీ, కాలువ ప్రక్షాళన పనులు సక్రమంగా ఎందుకు జరగడం లేదని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన ఇంత కీలకమైన సమస్యపై మున్సిపాలిటీ అధికారులు వెంటనే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.

## ఎర్రకాలువ దుస్థితితో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

ఎర్రకాలువలో పెద్దఎత్తున చెత్తాచెదారం, చెట్లు పేరుకుపోవడంతో కాలువలో మురుగు నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడటంతో పాటు పరిసర ప్రాంతాల్లో తీవ్ర దుర్వాసన వెదజల్లుతోందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.కాలువ చుట్టుపక్కల నివసిస్తున్న ఇళ్లలోకి దుర్వాసన వస్తోందని, మురుగు కారణంగా దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తన్నీరు నాగేశ్వరరావు దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు గడపగడపకు వెళ్లి, వాటి పరిష్కారం కోసం ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించడమే గడప గడపకు ప్రజా పోరుబాట లక్ష్యమని వైఎస్ఆర్ సీపీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, వార్డు అధ్యక్షులు గుంజ ఆశీర్వాదం, దార్ల ప్రసన్న, యుగేందర్, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి పసుపులేటి సత్య శ్రీనివాసరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జగ్గయ్యపేటలో వైభవంగా శ్రీ వాసవి అమ్మవారి సామూహిక కుంకుమార్చన

**జగ్గయ్యపేట సెప్టెంబర్ 11 మనం న్యూస్:** జగ్గయ్యపేట పట్టణంలోని శ్రీ వాసవి కల్యాణ మండపంలో వాసవి అమ్మవారి సామూహిక కుంకుమార్చన కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించబడింది. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా మరియు పట్టణ కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకకు, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కాకరపర్తి సోమేశ్వరరావు మరియు రాష్ట్ర మహిళా విభాగం కార్యవర్గ సభ్యురాలు కాకరపర్తి జ్యోతి లు పర్యవేక్షకులుగా వ్యవహరించారు. అమ్మవారి సన్నిధిలో స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాలుపంచుకుని, భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమ అర్చనలు నిర్వహించి తరించారు.ఈ పవిత్ర కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి కావడానికి తమ వంతు ఆర్థిక మరియు ప్రత్యక్ష సహకారాలు అందించిన ప్రముఖ దాతలు: పంతంగి వెంకటేశ్వరరావు గోనుగుంట్ల ప్రభాకర్ రావు బొడ్డు మురళి కృష్ణా ,పేరూరి వెంకట లక్ష్మీనరసింహారావు ,వీరవల్లి శ్రీనివాసరావు, కాకరపర్తి సోమేశ్వరరావు లు తమ సహకారం అందించినట్లు తెలిపారు. ఈ ఆధ్యాత్మిక వేడుక విజయవంతం కావడానికి ఇంటర్నేషన ల్ వైశ్య ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్లు స్వామి కృష్ణారావు, కుంచపర్తి కృష్ణారావు మరియు మహిళా విభాగం ట్రెజరర్ వీరవల్లి ప్రమీలా కుమారి ఉత్సాహంగా మరియు క్రియాశీల కంగా వ్యవహరించి ప్రత్యేక ఏర్పాట్లు పర్యవేక్షించారు. వైశ్య ప్రముఖులు, బంధుమిత్రులు, పెద్ద సంఖ్యలో విచ్చేసిన భక్తులతో జగ్గయ్యపేటలో ఈ వేడుక అత్యంత వైభవంగా ముగిసింది. ఈ కుంకుమార్చన కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాకరపర్తి సోమేశ్వరరావు, పట్టణ ఐ వి ఎఫ్ ప్రెసిడెంట్ వీరవల్లి శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్లు కుంచపర్తి కృష్ణారావు, స్వామి కృష్ణ, జిల్లా మరియు పట్టణ అధ్యక్షురాలు వీరవల్లి పద్మావతి, పట్టణ ట్రెజరర్ వీరవల్లి ప్రమీల కుమారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కాకరపర్తి జ్యోతి.. తదితరులు పాల్గొన్నారు.



# అత్యధిక మెజారిటీతో సింగంశెట్టిని గెలిపించాలి



గుంటూరు సిటీ సెప్టెంబర్ 11: (మనం న్యూస్ ప్రతినిధి): గుంటూరులోని కొరిటపాడు వాకింగ్ ట్రాక్ ఎన్నికలు హోరాహోరీగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా పార్కు ఆవరణము నందు శనివారం నాడు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో . ఈమేరకు ప్రెసిడెంట్ అభ్యర్థి సింగంశెట్టి కోటేశ్వరరావు, ప్యానల్ సభ్యులు సురేంద్ర, రత్తయ్య, శ్రీనివాసరావు, నరసింహారావు తదితరులు శుక్రవారం మీడియాతో మాట్లాడారు.గతంలో పని చేసిన పాలకవర్గం భారీగా అవినీతికి పాల్పడిందని ఆరోపించారు.వాకర్స్ కలిసి మెలిసి ఉంటున్న సమయంలో రాజకీయ లబ్ధి కోసం వివాదాలు సృష్టిస్తున్నారని తెలిపారు. ఆదివారం జరిగే ఎన్నికల్లో సింగంశెట్టి కోటేశ్వరరావు ప్యానల్ గెలుపు కోసం అందరూ సహకరించాలని కోరారు. పోలింగ్ సమయం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరుగుతుందని. తమ గెలుపుకు సహకరిస్తే కొరిటపాడు వాకింగ్ ట్రాక్ సమగ్ర అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. గెలిచిన వెంటనే ప్రభుత్వ సహాయ సహకారాలతో వాకర్స్ కు ఇండోర్ స్టేడియం సిమ్మింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు పర్యావరణ కాపాడటం జరుగుతుందని తెలిపారు సభ్యత్వం కలిగిన వ్యక్తి చనిపోయిన ఎడల వారి సభ్యత్వాన్ని వారి కుటుంబంలో మరొక వ్యక్తికి ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు పార్కు అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశామని తెలిపారు కోరిక పాడు ట్యాంక్ బండ్ వాకర్స్ అసోసియేషన్ లో ప్రతి ఒక్కరిని గెలిపించాలని తెలిపారు.ఎన్నికల గుర్తు సింహం గుర్తుపై వేసి సింగంశెట్టి కోటేశ్వరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. ఎన్నికలలో కులం మతం వర్గం మరియు పార్టీలకు అతీతంగా పార్కు అభివృద్ధికి ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు తమ అమూల్యమైన ఓటును వెయ్యవలసినదిగా తెలిపారు. ఓటు వేయుటకు వచ్చు ఓటర్లు తమ ఆధార్ లేదా గుర్తింపు కార్డుతో రావాలని తెలిపారు. పార్కు అభివృద్ధి కోసం రాజకీయం లబ్ధి పొందడం కోసం కొంతమంది వ్యక్తులు పార్కు అభివృద్ధికి దూరం చేసుకుంటున్నారని అన్నారు పార్కు అభివృద్ధికి కులము మతము విభేదాలు లేకుండా పార్కు అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరిస్తున్నారని అన్నారు. సింగంశెట్టి కోటేశ్వరావు మాట్లాడుతూ గెలిచిన వెంటనే ప్రతి ఒక్కరికి ఎలక్షన్ కు ముందు చెప్పినా ప్రతి ఒక్కటి మాటను నిలబెట్టుకొని పార్కు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో వారి యొక్క కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వీస్ ఇనాం భూ బాధితుల సమస్య పరిష్కరించటంలో బ్యూరోక్రాట్ల వ్యవస్థ వైఫల్యం



- కాలుష్య వ్యతిరేక పోరాట సమితి నేత డాక్టర్ బొజ్జా రాజేష్
- సర్వీస్ ఈనం భూ బాధితుల హక్కులను కాల రాసిన జీవో కాపీలను దహనం చేసి నిరసన

జగ్గయ్యపేట సెప్టెంబర్ 11 మనం న్యూస్ : పది సం.లుగా రాష్ట్రంలో ఇనాం బాధితుల సమస్య పరిష్కారం కాకపోవడానికి బ్యూరోక్రాట్ల వ్యవస్థలో ఉన్న నిర్లక్ష్యం, జవాబుదారీతనం లోపించడం, కారణమని జగ్గయ్యపేట కాలుష్య వ్యతిరేక పోరాట సమితి నాయకులు డాక్టర్ బొజ్జా రాజేష్ ధ్వజమెత్తారు. శుక్రవారం జగ్గయ్యపేట పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్లో ఇనాం భూ భాదిత సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న 5రోజు రిలే నిరాహార దీక్షలను ప్రముఖ వైద్యులు మహంకాళి దశరథ నాగేశ్వరరావు, నోముల అనిల్ కుమార్, సామాజిక కార్యకర్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు, ప్రముఖ వ్యాపారవేత్త శ్రీరాం ప్రసాద్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ బొజ్జ రాజేష్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారినా పాలకులను సరైన బాటలో నడిపించి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వవలసిన బ్యూరోక్రాట్లు లో అవినీతి, పక్షపాతం పెరిగిపోయాయని పదేళ్లుగా సర్వీస్ ఇనాం బాధితులు ఇబ్బందులకు, సమస్య పరిష్కారానికి నోచు కపోవడానికి అదే కారణమని విమర్శించారు. పాలకులు, బ్యూరోక్రాట్ల మధ్య ఉండాల్సిన గీత దాటి మమేకమయ్యారని విమర్శించారు. సామాజిక కార్యకర్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ అమరావతి రాజధాని ప్రాంతంలో సర్వీస్ ఇనాం రైతులకు ఇచ్చిన మినహాయింపును రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలోని భూ బాధితులకు ఇవ్వాలని కోరారు. జగ్గయ్యపేట ప్రాంతం కూడా సిఆర్డిఏ పరిధిలో ఉందన్న విషయాన్ని మర్చిపోకూడదు అని అన్నారు. డాక్టర్ దశరథ్ మాట్లాడుతూ భూమి, బంగారం సురక్షిత పెట్టుబడికి సాధనమని తరతరాలుగా ఉన్న నమ్మకాన్ని ఇలాంటి సమస్య వల్ల ప్రజలు కోల్పోవాల్సి వచ్చిందని చెప్పారు. పట్టాలు ఇచ్చిన ప్రభుత్వం 60 సంవత్సరాల తర్వాత రద్దు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ సున్నితమైన రాష్ట్రంలో 20 శాతం ప్రజలు పడుతున్న సమస్య సర్వీస్ ఇనాం అని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ సమస్యపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.

### సర్వీస్ ఈయన భూ బాధితుల హక్కులను కాల రాసిన జీవో కాపీలను దహనం చేసి నిరసన

ఐదో రోజు రిలే నిరాహార దీక్ష శిబిరంలో ఈనం భూ బాధితులు వినూత్న రీతిలో తమ నిరసనను తెలిపారు. తమను రోడ్డున పడేసిన తమ జీవితాలలో చీకట్లను నింపిన 16/2013 జీవో కాపీలను దహనం చేసి తమ నిరసనను తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతలు గద్దె సుధీర్, రంగాపురం నాగేశ్వరరావు, వై అచ్యుతరామయ్య, చింతపల్లి ,ప్రసాద్, కాకరపర్తి వెంకట రమేష్ తదితరులు పాల్గొని ఈనాం భూములపై నిషేధం ఎత్తివేసి 1956 ఈనం ఎబాలిషన్ యాక్ట్ అమలు చేయాలని నినాదాలు చేశారు. ఐదవ రోజు దీక్షలో డాక్టర్ నకరికంటి జనార్ధన రావు, డోగుపర్తి రాము , ఎన్నాకుల శ్రీధర్, పి రమణ రావు కంభంపాటి ఫణీంద్ర లు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సెలవు దినాల్లో కూడా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసికంగా హింసిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల పై కఠిన మైన చర్యలు తీసుకోవాలని ఏ.ఐ.ఎస్.ఎఫ్ డిమాండ్



గుంటూరు సెప్టెంబర్ :11 (మనం న్యూస్ ప్రతినిధి )విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తే చూస్తూ ఊరుకోము ఏఐఎస్ఎఫ్.ప్రైవేట్ కళాశాలల పై ఇంటర్మీడియట్ సునీత కి ప్రైవేట్ స్కూల్స్ పై లింగేశ్వర రెడ్డి కి ఏ ఐ ఎస్ ఎఫ్ పిర్యాదు.అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ గుంటూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ సెలవు దినాల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ,విద్యార్థులను మానసింకంగా హింసిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల వారి పై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రైవేట్ కళాశాలకు సంబంధించి రీజినల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ సునీత కి, అలానే ప్రైవేట్ స్కూల్స్ కి సంబంధించి గుంటూరు జిల్లా రీజినల్ జాయింట్ డైరెక్టర్ అఫ్ స్కూల్స్ లింగేశ్వర రెడ్డి కి, వినతిపత్రం అందచేశారు. ఈ మేరకు అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏ ఐ ఎస్ ఎఫ్. గుంటూరు జిల్లా కార్యదర్శి బందారపు యశ్వంత్ రఘువీర్ మాట్లాడుతూ గుంటూరు జిల్లా లో మరియు నగరంలో ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు వారు విద్యార్థులను మానసికంగా హింసిస్తూ ప్రభుత్వ సెలవు దినాల రోజులలో కూడా ఇంటర్మీడియట్ కళాశాల వారు, ప్రైవేట్ స్కూల్స్ యాజామాన్యాల వారు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ, కళాశాలలు, పాఠశాలలు నడుపుతున్నారు అని తెలిపారు.ప్రభుత్వ అధికారులు కూడా విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని కార్పొరేట్ విద్యాసంస్థల వారు చేస్తున్న అక్రమ ఆగడాలను అరికట్టాలని మండిపడ్డారు. విద్యాసంస్థలకు ర్యాంకుల కోసం విద్యార్థులకు ప్రభుత్వ సెలవు దినాల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తే ఏఐఎస్ఎఫ్ చూస్తూ ఊరుకునేది లేదు అని హెచ్చరిక జారీ చేశారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న యాజమాన్యాల కు నోటీసు లు ఇవ్వాలని డిమాండ్ చేసారు. జిల్లా విద్యాశాఖ అధికారులు వారి కి వెంటనే నోటీసు లు ఇచ్చి సెలవు రోజులలొ పెట్టనివ్వకుండా చూస్తాం అని హామీచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అమర్నాథ్, నగర నాయకులు మహేష్, సతీష్, సాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను తెలుసుకుని వాటికి పరిష్కారం చూపించడమే ప్రజా సమస్యల పరిష్కార వేదిక ముఖ్య ఉద్దేశం

- భీమవరం లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల వినతులు స్వీకరించిన జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



వత్సవాయి సెప్టెంబర్ 11 మనం న్యూస్: ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకొని వాటికి పరిష్కారం చూపించండమే ప్రజా సమస్యల పరిష్కార వేదిక ముఖ్య ఉద్దేశమని శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు. వత్సవాయి మండలం, భీమవరం గ్రామంలోని స్వర్ణ గ్రామ కార్యాలయంలో శుక్రవారంనిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.వత్సవాయి మండలంలోని భీమవరం మరియు పరిసర గ్రామాల నుంచి ప్రజలు కార్యక్రమానికి హాజరై తమ వ్యక్తిగత, కుటుంబ, గ్రామీణ మరియు ప్రజా సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో మొత్తం 34 అర్జీలు స్వీకరించగా, రెవెన్యూ - 3, హౌస్ సైట్స్ - 12, పెన్షన్స్ - 3, పంచాయతీరాజ్ - 5, ఆర్ డబ్ల్యు ఎస్ - 3, ఇతర శాఖలకు సంబంధించినవి - 8 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) శ్రద్ధగా విని, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి అర్జీలను నిబంధనల ప్రకారం పరిశీలించి, అర్హత ఉన్న సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపించడమే ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం అధికారుల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా, ప్రభుత్వం అందించే సేవలు మరియు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పి 4 - జీరో ప్రవర్తి కార్యక్రమాన్ని ప్రస్తావిస్తూ, ప్రతి కుటుంబం పేదరికం నుంచి బయటపడేలా సంక్షేమంతో పాటు ఉపాధి, ఆదాయ వృద్ధి మరియు జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే గారు తెలిపారు. గ్రామస్థాయిలో అర్హులైన కుటుంబాలను గుర్తించి వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా చూడాలని అధికారులను సూచించారు. అలాగే స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలను సాధించడంలో గ్రామాలు మరియు మండలాల సమగ్ర అభివృద్ధి కీలకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో మౌలిక వసతులు, తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, గృహ వసతి, ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల సమస్యలను విని, పరిష్కారం చూపించడం ద్వారా ప్రజలకు ప్రభుత్వంపై మరింత నమ్మకం కలిగేలా పనిచేస్తామని, జగ్గయ్యపేట నియోజకవర్గ అభివృద్ధితో పాటు పేదరిక నిర్మూలన, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత మండల స్థాయి అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత మరియు భీమవరం గ్రామానికి చెందిన ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల గడపకు పాలన.. సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం!



**▸▸ నందిగామలో ప్రత్యేక స్నేహపూర్వక ప్రజా సమస్యల పరిష్కార వేదిక**

**▸▸ అధికార యంత్రాంగంతో కలిసి ప్రజల సమస్యలను విన్న విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**నందిగామ,సెప్టెంబర్ 11(మనం న్యూస్):** ప్రజలకు పాలనను మరింత చేరువ చేసి, వారి సమస్యలకు సత్వర పరిష్కారం చూపించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పష్టం చేశారు. నందిగామ పట్టణంలోని మధిర ఆర్చి రోడ్డులో ఉన్న ఆర్ఎస్ గార్డెన్స్లో నిర్వహించిన ప్రత్యేక స్నేహపూర్వక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలక్కియా, జిల్లా అధికార యంత్రాంగం, కూటమి నేతలతో కలిసి ప్రజల నుంచి సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి అధికారులతో చర్చించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చేలా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ప్రజా వేదికలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ఎమ్మెల్యే సౌమ్య పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజా సమస్యలు పరిష్కారం కాకుండా కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరిగే పరిస్థితి ఉండేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల వద్దకే పాలన.. ప్రజల సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం అనే విధానంతో ముందుకు సాగుతోందని ఆమె తెలిపారు. నందిగామ నియోజకవర్గంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు అధికార యంత్రాంగంతో నిరంతరం సమన్వయం చేసుకుంటున్నామని వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే సౌమ్య సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు అందేలా చూడాలని అధికారులను కోరారు. కూటమి ప్రభుత్వంలో ప్రజల సమస్యలకు ప్రాధాన్యత.. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనకు పెద్దపీట వేస్తూ నందిగామ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని తంగిరాల సౌమ్య తెలిపారు.

# ముక్త్యాల లిఫ్ట్ ఇరిగేషన్ పంప్హౌస్-2 పనులను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**▸▸ ముత్యాల లిఫ్ట్ పనులను వేగవంతం చేసి రైతులకు త్వరితగతిన సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలి**

**▸▸ ముక్త్యాల లిఫ్ట్ ఇరిగేషన్ పంపు హౌస్ రెండు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్**



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 11 మనం న్యూస్ః** ముక్త్యాల లిఫ్ట్ ఇరిగేషన్ పంప్హౌస్-2 నిర్మాణ పనులను జగ్గయ్యపేట శాసనసభ్యులు, టీడీపీ పొలిట్బ్యూరో సభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్థానిక నేతలు, మెగా సంస్థ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పంప్హౌస్ నిర్మాణ పనుల పురోగతిని ఎమ్మెల్యే అధికారులను, మెగా ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా పంప్హౌస్-2కు సంబంధించిన పైప్లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి, నిర్ణీత సమయంలోగా ప్రాజెక్టు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మెగా ప్రతినిధులకు సూచించారు. ముక్త్యాల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరు అందించి, వ్యవసాయాభివృద్ధికి మరింత తోడ్పాటు అందించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పేర్కొన్నారు. పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా, వేగంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు , డి సి కెనాల్ వైస్ చైర్మన్ మన్నె నారాయణరావు, బొల్లం పురుషోత్తం, వివిధ గ్రామాల నీటి సంఘం అధ్యక్షులు మేడూరి రమేష్, అలసకాని నరసింహారావు, గుత్తా హనుమంతరావు, నలజాల రాము,గాలం కృష్ణ, షేక్ మహబూబ్ హుస్సేన్,టీడీపీ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శీలం నాగయ్య, ఇందుగుపల్లి ఎంపీటీసీ చావా నాగేశ్వరరావు,షేక్ నబీ సాహెబ్, అన్నెపాక దుర్గా మహేశ్వరరావు,నారాయణ,ప్రసాద్, శేఖర్ బాబు, పుల్లారావు,కార్యకర్తలు, మెగా సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యకు పరిష్కారం

**▸▸ ప్రత్యేక గ్రీవెన్స్కు 136 అర్జీలు**

**▸▸ ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టి**

**▸▸ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య**

**నందిగామ, సెప్టెంబర్ 11,(మనం న్యూస్):** ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో ప్రజల నుంచి 136 అర్జీలను స్వీకరించడం జరిగిందని.. ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టిపెట్టి నాణ్యతతో అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, స్థానిక శాసనసభ్యులు తంగిరాల సౌమ్య అన్నారు. ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు పర్యటనలు కార్యక్రమంలో భాగంగా నందిగామ నియోజకవర్గ స్థాయిలో శుక్రవారం ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. నందిగామ- మధిరరోడ్డులోని ఆర్.ఎస్.గార్డెన్స్ నందు జరిగిన ఈ ప్రత్యేక గ్రీవెన్స్లో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో మొత్తం 136 అర్జీలు అందగా వీటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 69, పంచాయతీరాజ్కు 19, స్వర్ణ గ్రామం-స్వర్ణ వార్డుకు 15, పట్టణ పరిపాలనకు 9, విద్యుత్కు 5, సర్వేకు 4,రహదారులు- భవనాల శాఖకు 4, విద్యా శాఖకు 3 అర్జీలు వచ్చాయి. అదేవిధంగా వైద్య ఆరోగ్యం శాఖకు 2, గృహ నిర్మాణం శాఖకు 2, పోలీసు, డ్వామా, రిజిస్ట్రేషన్, కాలుష్య నియంత్రణ శాఖలకు ఒక్కో అర్జీ వచ్చాయి. ఈ అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతతో అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని జేసీ ఇలక్కియ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ



ప్రజల చెంతకే అధికారులు వచ్చి వారి సమస్యలను తెలుసుకొని వీలైనంత త్వరగా పరిష్కరించే లక్ష్యంతో ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో అనిల్ కుమార్, పీజీఆర్ఎస్ జిల్లా నోడల్ అధికారి జి.జ్యోతి, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ కార్యక్రమంలో పాల్గొనటం ఆనందంగా ఉంది




**▸▸ చక్రవర్తి పంచకర్ల**

**హనుమాన్ జంక్షన్: సెప్టెంబర్ 11 ( మనం న్యూస్ )ః** 2026న విట్ యూనివర్సిటీలోని టంగుటూరి ప్రకాశం ఆడిటోరియంలో జరిగిన వి.బి.వై.ఎల్.డి కార్యక్రమంలో ప్యానెల్ సభ్యుడిగా పంచకర్ల చక్రవర్తి పాల్గొనడం హనుమాన్ జంక్షన్ ప్రాంతానికి ఎంతో గౌరవంగా తెచ్చింది . పర్యావరణం,సేవ, కు సంబంధించిన అనుభవాలను విట్ మరియు విజ్ఞాన్ విద్యార్థులతో చక్రవర్తి పంచుకున్నారు .యువత ఉత్సాహం స్థిరమైన భవిష్యత్తుపై నమ్మకాన్ని పెంచిందని పంచకర్ల చక్రవర్తి తెలిపారు.లయన్స్ జోన్ చైర్మన్ గా, సీఎండీ - టాంజ్యో గ్రూప్,మరియు గ్రీన్ మానోస్ ఫౌండేషన్ చైర్మన్ గా చక్రవర్తి బాధ్యతలను నిర్వర్తిస్తూ ప్రతిబింబిస్తుచ్చారు అటువంటి వ్యక్తి ఈ కార్యక్రమంలో పాల్గొనడం గర్వకారణం. విద్యార్థుల ఉత్సాహం, యువత నాయకత్వం స్థిరమైన భవిష్యత్తు నిర్మాణానికి ఎంత ముఖ్యమో పంచకర్ల చక్రవర్తి వివరించారు.

# శ్రావణ మాస అమావాస్య అన్న దానం మూడవ నెల కార్యక్రమం

**నందిగామ,సెప్టెంబర్ 11(మనం న్యూస్):** శ్రావణ మాస అమావాస్య అన్న దానం మూడవ నెల కార్యక్రమం నందిగామ - రథం సెంటర్ లో, ఈరోజు మధ్యాహ్నం 12-00 లకు జరిగింది. ఈ మూడవ నెల అమావాస్య అన్నదానం కు నందిగామ వాస్తవ్యులు స్వర్గీయ కందుకూరి వెంకట సత్యనారాయణని స్మరించుకుంటూ వారి భార్య శాంతకుమారి కుమారుడు కందుకూరి భరణి కుమార్, భువనేశ్వరి కోడలు భువనేశ్వరి మనవళ్లు కౌశిక్ సత్యసాత్విక్ మరియు కేతేపల్లి వెంకట విష్ణువర్ధన్ గుప్తా, నాగమణి, నోముల మణికుమార్, పుష్పశ్రీ, సిరి చందన, పద్మలేఖన, మరియు అనేక మంది దాతలు ప్రముఖుల ఆర్థిక సౌజన్యంతో,400 మంది పాదాచారులు ప్రయాణీకులు, భవన నిర్మాణ కార్మికులు, హమాలీలు, బాటసారులు, మహిళలు అన్నాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యక్రమం వ్యవస్థాపకులు, నిర్వాహకులు పారేపల్లి సాయిబాబు మాట్లాడుతూ అమావాస్య రోజున అన్నదానం చేయడం హిందూ సంప్రదాయం లో అత్యంత శుభకార్యమని, ఇది పూర్వీకులను గౌరవించడానికి, పితృ దోషాలను నివారించడానికి, దాతకు శ్రేయస్సును చేకూర్చడానికి ఎంతో ముఖ్యమైనదిగా భావించబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఈ అన్నదానానికి పెద్ద మొత్తంలో సహకరించిన కందుకూరి భరణి కుమార్ కుటుంబాన్ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పబ్బతి జనార్దనరావు, మారం వెంకటేశ్వరరావు, మహంకాళి వెంకన్న గురుస్వామి, చింతలపూడి రమణ,జూలూరి నాగేశ్వరావు, దూపకుంట్ల గుప్తా, మిట్టపల్లి మురళీ, కేతేపల్లి వాసు,నకరికంటి నరేష్ కుమార్, చవట సుధాకర్, చిలకల వేణు, మొరిశెట్టి చైతన్య,కొత్తూరు రవీంద్రనాథ్, గోపు బాబు,పులిపాటి సత్యం, పారేపల్లి నరసింహారావు కంచి శేషగిరిరావు, సముద్రాల సైదేశ్వర రావు, పులిపాటి కోటి,మరియు ఆర్యవైశ్య మహిళలు: పారేపల్లి రాధారాణి, జూలూరు శారద,కందుకూరి భువనేశ్వరి, తొండెపు హరిప్రియ, పెరుమాళ్ళ శ్రీదేవి సహాయకులు: పల్లెలపాటి కొండ, బలుసుపాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు ఉచిత డేటా ఎంట్రీ శిక్షణ

**▸▸ 30లోపు దరఖాస్తులకు ఆహ్వానం**

**నందిగామ,సెప్టెంబర్11(మనం న్యూస్):** నిరుద్యోగ యువతులు, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నందిగామ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్. శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపల్ ఎం. రమేష్ బాబు తెలిపారు. 10వ తరగతి, 12వ తరగతి, డిగ్రీ విద్యార్హత కలిగిన 18 నుంచి 45 సంవత్సరాల నిరుద్యోగ యువతులు, మహిళలకు రెండు నెలల పాటు డేటా ఎంట్రీ కోర్సులో ఉచిత శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు సెప్టెంబర్ 30, 2026లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు డేటా ఎంట్రీ, కుట్టు యంత్ర ఆపరేటర్ తదితర కోర్సుల్లో ప్రత్యేక శిక్షణ అందించడంతో పాటు, శిక్షణ అనంతరం ప్రముఖ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు ఎన్ఎస్డీసీ, ఎంపికేవివై, ఏపీఎస్ఎస్డీసీ ద్వారా ధ్రువపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు తమ విద్యార్హత మార్కుల జాబితా, ఆధార్ కార్డు, ఈ-మెయిల్ ఐడీ, మొబైల్ నంబర్ వివరాలతో నందిగామ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఉదయం 10 గంటలకు సంప్రదించాలని సూచించారు.



# మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్



**తాడేపల్లి,సెప్టెంబర్ 11(మనం న్యూస్):** తాడేపల్లి లోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డిని ఉమ్మడి కృష్ణా జిల్లా శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ గురువారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు రాజకీయ అంశాలపై ఆయనతో మాట్లాడారు. నందిగామ నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన విషయాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అదేవిధంగా ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై చేపడుతున్న కార్యక్రమాల గురించి చర్చించారు.

# శివాలయం భూములు శివయ్యకే!



▸▸ **చందాపురం రోడ్డులో అక్రమ నిర్మాణాల కూల్చివేత ప్రారంభం**

**నందిగామ,సెప్టెంబర్11(మనం న్యూస్):** పట్టణంలోని చందాపురం రోడ్డులో రామలింగేశ్వర స్వామివారికి చెందిన స్థాన భూముల్లో నిర్మించిన అక్రమ నిర్మాణాల కూల్చివేతను అధికారులు శుక్రవారం తెల్లవారుజామునే ప్రారంభించారు. ఉదయం 6 గంటలకే అధికారులు రంగంలోకి దిగి కూల్చివేత చర్యలు చేపట్టారు.

### ఎట్టకేలకు న్యాయమే గెలిచింది...

రామలింగేశ్వర స్వామివారి భూముల విషయంలో సాగిన న్యాయపోరాటానికి తెరపడటంతో, ఎట్టకేలకు శివాలయానికి చెందిన భూములు శివుడి ఆధీనంలోకి వచ్చే పరిస్థితి ఏర్పడింది.

### ఆక్రమణదారులకు కోర్టు గుణపాఠం.

శివాలయానికి చెందిన భూములను ఆక్రమించుకోవడం ఎంతకాలం సాగినా చివరకు న్యాయమే గెలుస్తుందనే విషయాన్ని ఈ ఘటన మరోసారి స్పష్టం చేస్తోంది. దేవుడి భూములను ఆక్రమించుకున్న వారికి కోర్టు తీర్పు గుణపాఠంగా నిలిచిందని స్థానికులు పేర్కొంటున్నారు. శివుడి భూమి శివుడికే న్యాయం ఎప్పటికైనా గెలుస్తుంది అంటూ స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కోనేరు పుష్కరిణి ఆక్రమణ తొలగించాలని ఐదవ రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టిన హిందూ సంఘాల సభ్యులు

**నందిగామ, సెప్టెంబర్ 11(మనం న్యూస్):** రామలింగేశ్వర స్వామి కోనేరు పుష్కరిణి ఆక్రమణల తక్షణమే చర్యలు తీసుకోవాలని.. లేనిపక్షంలోఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించిన హిందూ సంఘాల నాయకులు. నందిగామ పట్టణం రామలింగేశ్వర స్వామి ఆలయ సమీపంలో స్వామి వారి కోనేరు పుష్కరిణి ఆక్రమణలు తొలగించాలని హిందూ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఐదవ రోజు చేరుకున్నాయి.. శుక్రవారం రిలే దీక్షలో కుంచెం లక్ష్మీనారాయణ, నూతక్కి విజయ్, నామన శ్రీ బాబు లకు హిందూ సంఘాల సభ్యులు ఈవూరి సురేష్, తొర్లికొండ సీతారామయ్య దండలు వేశారు. రిలే నిరాహార దీక్షలో కూర్చున్న వారికి నకరికంటి నరేష్, అనుముల పార్థసారథి, వల్లభనేని శ్రీనివాసరావు, నెలకొదిటి మస్తానావులు సంఘీభావం తెలిపారు.. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రామలింగేశ్వర స్వామి వారి కోనేరు పుష్కరిణి ఆక్రమణలు తొలగించాలని కోర్టు తీర్పు ఇచ్చిన అధికారులు చర్యలు చేపట్టకుండా రోజుకొక మాట చెప్పుతూ జాప్యం చేస్తున్నారని విమర్శించారు.. కోనేరు పుష్కరిణి ఆక్రమణలపై అధికారులు చర్యలు చేపట్టకపోవడం వెనక అంతరార్థం అర్థం కావటం లేదని.. ఆక్రమణలు తొలగించకపోతే ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తానని హిందూ సంఘాల సభ్యులు హెచ్చరించారు.. కోనేరు పుష్కరణ ఆక్రమణ విషయంలో వహిస్తున్న అధికారుల నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ నినాదాలు చేశారు.. రిలే నిరాహార దీక్షలకు పలు స్వచ్ఛంద సంస్థ సభ్యులు, హిందూ సంఘాలు మహిళా సంఘాలు మద్దతు పలికారు.




# ఆక్రమణ పేరుతో అక్రమ తొలగింపు పై స్టే విధించిన హైకోర్టు

**నందిగామ,సెప్టెంబర్ 11(మనం న్యూస్):** ఎన్టీఆర్ జిల్లా,నందిగామ మండలం, చందాపురం రోడ్డులోని 818 మరియు 822/2 ఈ రెండు సర్వే నెంబర్లు మధ్య జరుగుతున్న వివాదాల్లో ప్రభుత్వ భూమిని కాళీ చేయాలని నందిగామ తహసిల్దార్ ఇచ్చిన ఉత్తర్వులను పై అసలైన భూమి షాపుల యజమానులు చిరిమామిళ్ల భుజింద్రరావు న్యాయ స్థానాన్ని ఆశ్రయించిచారు.న్యాయస్థానం హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ చెయ్యగా ఉదయం 7 గంటలకు కూల్చి వేతల నిలిపివేస్తూ స్టే ఉత్తరోలు జారీ చేశారు.నోటీసులో ఇచ్చిన సమయానికి భిన్నంగా సూర్యోదయానికి ముందే ఆక్రమణ పేరుతో కట్టడాలు చట్ట విరుద్ధంగా తొలగించటం పట్ల హైకోర్టు న్యాయమూర్తి బాధితుల తరపున న్యాయవాది వేలది సాయి శ్రీ హర్ష తెలిపారు.ఈ సర్వే నెంబర్లు 818 822/2 దేవస్థానం భూమిని ప్రభుత్వం 1952లో భూ సేకరణ చేసి దేవస్థానానికి డబ్బులు చెల్లించి జిల్లా పరిషత్ రోడ్డు మార్గం నిర్మించేందుకు కేటాయించడం జరిగింది అని ఈ స్థలం దేవాదాయ శాఖ అధికారులు మాది అని చెప్పి రైతులను ఇబ్బంది పెట్టటం ఈ వివాదానికి కారణమైంది. సర్వేనెంబర్ 822/2 ఇది ప్రభుత్వ భూమి కానీ దేవస్థానం భూమి కాదని గమనించగలరు.

# గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రజలకు కనీస వసతులు కరువయ్యాయని, సర్వర్ సమస్యల పేరుతో రోజంతా నిరీక్షించేలా చేస్తున్నారని వైసీపీ నేత వేమ సురేష్ బాబు తీవ్రంగా మండిపడ్డారు.



**కంచికచర్ల,సెప్టెంబర్ 11 (మనం న్యూస్):** కంచికచర్ల మండల కంచికచర్ల గ్రామం సచివాలయం-2ను శుక్రవారం పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమ సురేష్ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా నూతన పెన్షన్ కొరకు దరఖాస్తులు చేసుకునేందుకు వచ్చిన లబ్ధిదారులకు కనీసం మంచినీటి సౌకర్యం కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల సంక్షేమ పథకాలకు అర్హత ఉన్న వారి దరఖాస్తులను అధికారులకు ఇచ్చినప్పటికీ వాటిని ఆన్లైన్ చేయకుండా పక్కన పెట్టేస్తున్నారని, అధికార పార్టీ నాయకులు చెప్పిన దరఖాస్తులు మాత్రమే సచివాలయం సిబ్బంది ఆన్లైన్ చేస్తున్నారని ఆరోపించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సచివాలయాల్లో కూర్చోబెట్టి సర్వర్ పనిచేయడం లేదంటూ వెనక్కి పంపుతున్నారని విమర్శించారు. నూతన పెన్షన్లు కొరకు 280దరఖాస్తులు వచ్చినప్పటికీ కేవలం ఐదు రోజులలో 80 దరఖాస్తులు మాత్రమే సచివాలయం సిబ్బంది ఆన్లైన్ చేశారని, మిగతావి ఆన్లైన్ చేయకుండా పక్కన పెట్టేసారని, అధికార పార్టీ నాయకులు చెప్పిన దరఖాస్తులు మాత్రమే ఆన్లైన్ చేస్తున్నారని విమర్శించారు. నూతన పెన్షన్ల కొరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హత కలిగిన ప్రతి దరఖాస్తును పారదర్శకంగా ఆన్లైన్ చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు..

# కంచికచర్ల పట్టణంలో ఎన్ఎల్ఈపీ సర్వేలో ఓటీపీవిధానం రద్దు చేసి,పని భారం తగ్గించాలి



▸▸ **ఏపీ గ్రామ వార్డ్ సచివాలయ హెల్త్ సెక్రటరీ అసోసియేషన్**

**కంచికచర్ల, సెప్టెంబర్ 11(మనం న్యూస్):** ఎన్ఎల్ఈపీ సర్వేల్లో ఓటిపివిధానం లేదని, ఇప్పుడు కొత్తగా ఓటిపిలు తీసుకోవడం వల్ల ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తోందని, ఇప్పటికే పని భారంతో అల్లాడుతున్న హెల్త్ సెక్రటరీలకు మరింత భారం పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వంఓటిపి విధానాన్ని తీసుకురావడం చాలా బాధాకరమని తక్షణమే ఎన్ఎల్ఈపీ సర్వేలో ఓటీపీ విధానాన్ని రద్దు చేయాలని సచివాలయ హెల్త్ సెక్రటరీస్ అసోసియేషన్ ఏఐటీయూసీ సభ్యులు గోపిక, రోజా, కమల, రాణి,ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా కంచికచర్ల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వసుందర కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా హెల్త్ సెక్రటరీ మాట్లాడుతూ.రాష్ట్రవ్యాప్తంగా సచివాలయ హెల్త్ సెక్రటరీ పని భారంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని పని గంటల విధానం లేక నిరంతరం ప్రజలకు పథకాలు చేరవేస్తూ ఆరోగ్య భద్రత విషయాలు పాటిస్తూ వర్కు చేస్తున్నారని అలాంటి వారిపై మరింత భారం పెంచే విధంగా ఎన్ఎల్ఈపీలో ఓటీపీ విధానాన్ని తీసుకురావడం ఇంకా పని ఒత్తిడికి గురి చేయడమే అన్నారు.పెన్షన్ రోజునే వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించడం వల్ల ఫీల్డ్ చాలా ఇబ్బందులు ఎదురవుతున్నా యని వారు అన్నారు. అదేవిధంగా ఫీల్ లెవెల్లో, క్షేత్రస్థాయిలో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు. ఒకపక్క మెడికల్ డిపార్ట్మెంటు మరో పక్క జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారుల ఆదేశాలు ఇలా ఎన్నో విధాలుగా ఇబ్బందులకు గురవుతూ కుటుంబాలకు దూరంగా పనిచేస్తున్నామ న్నారు. అలాంటి వారిపై ప్రభుత్వం ఇంకా పని భారం రుద్దడం వల్ల పనిచేయలేక పోతున్నామని తక్షణమే ఓటీపీ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్త కార్యక్రమాలు నిర్వహిస్తామని, అధికారులను కలుస్తామని వారు అన్నారు. కార్యక్రమంలో సచివాలయ హెల్త్ సెక్రటరీ అసోసియేషన్ నాయకులు విజయ కుమారి, సుధారాణి, శ్రీలత, నాగమణి ప్రభావతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్లలో నాలుగు రెట్ల వృద్ధితో 150కి పైగా నగరాలకు విస్తరించిన ఫ్లిప్కార్ట్ మినిట్స్

**గాంధీనగర్ సెప్టెంబర్ 11 మనం న్యూస్:** ఫ్లిప్కార్ట్కు చెందిన త్వరిత వాణిజ్య సేవ ఫ్లిప్కార్ట్ మినిట్స్ 2024 ఆగస్టులో ప్రారంభమైన నాటి నుంచి రెండేళ్లు పూర్తి చేసుకుంది. ఈ కాలంలో ఏడాదికి ఏడాది నాలుగు రెట్ల వృద్ధిని నమోదు చేసుకుని 150కిపైగా నగరాల్లో దాదాపు 1,200 సూక్ష్మ సరఫరా కేంద్రాలకు విస్తరించింది. ప్రారంభమైనప్పటి నుంచి నాలుగు లక్షలకు పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలను సృష్టించగా, దాదాపు 60 శాతం మంది వినియోగదారులు మళ్లీ ఈ సేవను వినియోగిస్తున్నారు. ద్వితీయ శ్రేణి, అంతకుమించిన నగరాల్లో వినియోగదారుల సంఖ్య దాదాపు 25 రెట్లు పెరిగింది. అంబాలా, బరాబంకి, భాగల్పూర్, దుర్గాపూర్, కాన్పూర్, రూర్కీ, సిలిగురి, సేలం, తిరుప్పూర్ వంటి నగరాల్లో నిత్యావసరాలతో పాటు కొరియన్ నూడుల్స్, సాస్లు, సిద్ధంగా తినే ఆహార పదార్థాలు, ప్రీమియం చర్మ సంరక్షణ, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులకు ఆదరణ పెరిగింది. యువతరం వినియోగదారుల సంఖ్య ఐదు రెట్లు పెరగగా, అందం, ఎలక్ట్రానిక్స్, ఆటలు, ధరించగల పరికరాలు, సువాసనలు, ఆరోగ్యం, పోషణ, వ్యక్తిగత అలంకరణ వంటి విభాగాల ఆర్డర్లలో 45 శాతానికిపైగా వారి వాటా ఉంది. ప్రత్యేక ఆహార, కిరాణా విభాగం ఎనిమిది రెట్లు, పురుషుల అలంకరణ ఉత్పత్తులు ఆరు రెట్లు, పెంపుడు జంతువుల ఆహార విభాగం ఐదు రెట్లు వృద్ధి చెందాయి.



# ఘనంగా టెక్నోథాన్ కార్యక్రమం



**మైలవరం సెప్టెంబర్ 11 మనం న్యూస్ :** స్మార్ట్ ఇండియా హకథాన్ - 2026 లో విద్యార్థులను సాంకేతికంగా సిద్ధం చేయడం, వారి నూతన ఆలోచనలు మరియు సృజనాత్మకతను వెలికితీయడం లక్ష్యంగా టెక్నోథాన్ - ఏ ప్రిపరేటరీ స్టెప్ ఫర్ స్మార్ట్ ఇండియా హకథాన్ -2026 కార్య క్రమాన్ని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ద్వితీయ, తృతీయ మరియు చతుర్థ సంవత్స రం విద్యార్థులు పెద్ద సంఖ్య లో పాల్గొని తమ సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించా రు. విద్యార్థుల్లో సమస్య పరిష్కార సామర్థ్యం, సృజనాత్మక ఆలోచనా విధానం, టీమ్ వర్క్ మరియు సాంకే తిక పరిజ్ఞానాన్ని పెంపొందిం చేందుకు ఈ టెక్నోథాన్ ఎంతగానో దోహదపడింది. కార్యక్రమ ప్రారంభోత్సవాని కి కళాశాల ప్రిన్సిపాల్ కె. అప్పారావు, డీన్ ఆఫ్ అకాడమిక్స్ ఎం. శ్రీనివాసరావు, సి.ఎస్.ఈ విభాగాధిపతి ఎస్. నాగా ర్జున రెడ్డి హాజరై కార్యక్రమా న్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థు లను ఉద్దేశించి మాట్లాడు తూ, ఇటువంటి సాంకేతిక కార్యక్రమాల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొనడం ద్వారా తమ ప్రతిభను మెరుగు పరుచుకోవడంతో పాటు జాతీయ స్థాయి పోటీల్లో రాణించే అవకాశా లు లభిస్తాయని తెలిపారు. ఎస్ ఐ హెచ్ - 2026 వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు మరియు విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందిస్తూ, భవిష్యత్లో జరిగే స్మార్ట్ ఇండియా హకథాన్ - 2026లో అత్యుత్తమ ప్రతిభ కనబరి చేలా వారిని సిద్ధం చేయ డమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.ఆలోచనలకు ఆచరణ రూపం, సాంకేతిక తతో విజయానికి బాట అనే స్ఫూర్తితో నిర్వహించిన ఈ టెక్నోథాన్ కార్యక్రమం విద్యార్థుల్లో నూతన ఉత్సా హాన్ని నింపింది. ఈ కార్య క్రమానికి డి. వెంకట సుబ్బ య్య, కె. దేవి ప్రియ, ఆర్. అశోక్, ఎన్. శ్రీనివాస రావు, ఎం. డి. సజీనా, పి. ప్రియాంక కో ఆర్డినేటర్లు గా వ్యవహరించారు.



# ఘనంగా హిందీ భాషా దినోత్సవం

**నందిగామ,సెప్టెంబర్ 11(మనం న్యూస్):** హిందీ దివస్ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగాలపాడు నందు హిందీ దినోత్సవం నిర్వహించబడినది. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. వివిధ భాషలలో ఆయా రాష్ట్రాల వేషధారణలతో నృత్య ప్రదర్శన చక్కగా నిర్వహించినారు.మీరాబాయి కబీర్ దాస్ వేషధారణలో విద్యార్థులు వేశాదరణ లో అలరించారు.కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన క్విజ్ విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. పాఠశాల సిబ్బంది హిందీ ఉపాధ్యాయిని వై రజినీని ఘనంగా సత్కరించారు.





# అంగనవాడి కేంద్రంలో 9 వ జాతీయ పోషణ మాసం



**మన అంగన్వాడి మన బాధ్యత,ఆహారంలో వైవిధ్య ఉండాలి**

**నందిగామ,సెప్టెంబర్ 11(మనం న్యూస్):** నందిగామ మండలం రాఘవాపూరంలో తొలుత స్వచ్ఛా ఆంధ్ర స్వర్ణ ఆంధ్రాలో బాగంగా మొక్కలు నాటినారు తదుపరి రాఘవాపురం-2 అంగనవాడి కేంద్రంలో 9 వ జాతీయ పోషణ మాసం మన అంగన్వాడి మన బాధ్యత అనే కార్యక్రమంలో శ్రవంతి, షెక్. రుక్సానా సుల్తానా, ప్రాజెక్ట డైరక్టరు సిడిపివో 5 లక్ష్మి భార్గవి ఆహరంలో వైవిధ్య ఉండాలని మనం తీసుకునె రోజు వారి ఆహారంలో ఆకు మరలు, పండ్లు, గ్రుడ్లు, పాలు, చేపలు, వీటితో పాటు చీరు ధన్యాలు అయిన రాగలు, సజ్జలు, జొన్నలు పెసలు. ఎక్కువగా తీసుకోవాలన్నారు. వాటితో పాటు నూనె, చెక్కర,జంక్ ఫుడ్స్ చాలా తక్కువగా తీసుకొని పిల్లల్ని ఆరోగ్యవంతులుగా తయారుచెయువలెనని తెలిపినారు. సూపర్వైజర్ తారాబి గ్రామంలోని తల్లులు సత్యశ్రీ స్వరూప అంగన్వాడి కార్యకర్తలు పాల్గోన్నారు.

# మట్టి గణపతికోసం గట్టి ప్రయత్నం

# ప్రకృతి హితమే పండుగల పరమార్థం




**మైలవరం సెప్టెంబర్ 11 మనం న్యూస్ :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. యూనిట్, ప్రకృతి క్లబ్ ఆఫ్ ఎల్. బి. ఆర్. సి. ఇ., మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సబ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భం గా విద్యార్థిని, విద్యార్థులకు మరియు అధ్యాలకులకు మట్టి గణపతి విగ్రహాలనే వాడాలని అనే అంశంపై అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె.అప్పారావు మాట్లాడు తూ పర్యావరణ పరిరక్షణ ను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు మట్టి గణపతి విగ్రహాలనే వాడాలని మరియు చిన్న మార్పు స్వచ్ఛమైన భూమి కోసం అని పండగలు, సంప్రదాయాల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యత ను కూడా తెలుసుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి పండుగ వెనుక ఒక మహోన్నత లక్ష్యం దాగి ఉంటుందని, ప్రకృతిలో మమేకమవుతూ నేల నీరు, చెట్టు, పుట్ట తదితర ప్రకృతి శక్తుల న్నింటినీ ఆరాధించడం మన సంస్క ృతిలో భాగంగా కొనసాగుతుందన్నారు. వినాయక చవితి ఉత్సవాల్లో కాలుష్యానికి కారణమయ్యే వాటిని పక్కన పెట్టి మట్టి విగ్రహాల కు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ బి.రమేష్ రెడ్డి, డీన్లు, వివిధ విభాగాధిపతులు ప్రకృతి క్లబ్ కో - ఆర్డినేటర్లు షహీదా నిలోఫర్, వి. భాగ్య లక్ష్మి ఎన్ .ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ బి.శివ హరి ప్రసాద్, ఉమా మహేశ్వర రెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సబ్ బ్రాంచ్ సెక్రటరీ ట్రెజర ర్ గూడూరు నాగి రెడ్డి, ప్రకృతి క్లబ్ వాలంటీర్లు పాల్గొన్నారు.



# మండల పరిషత్ కార్యాలయం లో ఓటర్ల జాబితా

**నందిగామ,సెప్టెంబర్11(మనం న్యూస్):** నందిగామలో మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పిటిసి మరియు ఎంపీటిసీ స్థానిక సంస్థల ఎలక్షన్ లకు సంబంధించి ఓటర్ల జాబితాను ఎంపిడివో ప్రసాదరావు మరియు సిబ్బంది ఆధ్వర్యంలో నోటీసు బోర్డులో ప్రదర్శించారు.



# ఎస్‌బిఐ బ్యాంకు ఉద్యోగులు నిరసన




**నందిగామ,సెప్టెంబర్ 11(మనం న్యూస్)ః** నందిగామ పట్టణం రైతు పేట స్టేట్ బ్యాంకు వద్ద ఆల్ ఇండియా బ్యాంక్ ఉద్యోగుల యూనియన్ పిలుపుమేరకు శుక్రవారం యుఎఫ్బియు యునైటెడ్ ఫొరం ఆఫ్ బ్యాంకు యూనియన్ ఆధ్వర్యంలో వారానికి ఐదు రోజుల పని దినాలు అమలు చేయాలని కోరుతూ నందిగామ జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని బ్యాంకు ఉద్యోగులు లెక్కార్స్ పట్టుకొని నిరసన చేపట్టారు.. అదేవిధంగా బ్యాంకు వార్షిక ఆదాయంలో ఉద్యోగులకు పంచే భాగం అన్ని స్థాయిల వారికి సమానంగా పంచాలని, నూతన పెన్షన్ విధానం పాత పెన్షన్ స్కీంకుమార్చాలని ప్రధాన డిమాండ్లతో ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్, ఎస్బిఐ టౌన్ యుబి బ్రాంచ్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్ బ్యాంక్ ఆఫ్ బరోడా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్ ఉద్యోగులు పలు బ్యాంకుల సిబ్బంది పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 9 నుండి అక్టోబర్ 8 వరకు పోషణ్ మా కార్యక్రమం




**కంచికచర్ల సెప్టెంబర్ 11 (మనం న్యూస్):** ప్రోటీన్ ఉండే ఆహారాలను తీసుకోవడం ద్వారా పిల్లలు ఎదుగుదల లోపాలు, రక్తహీనత తగ్గించవచ్చని సూపర్వైజర్ షేక్ కరిమ తెలిపారు సెప్టెంబర్ 9 నుండి అక్టోబర్ 8 వరకు నిర్వహిస్తున్న పోషణ్ మా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కునికినపాడు అంగన్వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తృణధాన్యాలు, చిరుధాన్యాలు,పళ్ళు, కూరగాయలు, సోయా, పాలు, పాల పదార్థాలు ఆహారంలో క్రమం తప్పకుండా ఉండేలా చూసుకోవాలన్నారు, చిన్నపిల్లలు జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని మొలకెత్తిన గింజల్లో ప్రోటీన్ ఉంటుందని ఆహారంలో వైవిధ్యం ఉండేలా చూడాలని చెప్పారు, అనంతరం అంగన్వాడీ కేంద్రంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు టి వేణు, పద్మజ,ఇతర అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.